
అభ్యుదయం

RNI: TEL TEL /2019/12836

The Pride of Telugu national daily



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో నియోజక వర్గాల వారిగా విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263

ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ మంగళవారం 03-11- 2026 సంపుటి : 6 సంచిక : 258 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00

మురసు తుపానుపై ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ



2లో

- 48 గంటల పాటు అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- ప్రజలు ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలి
- తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో హోంమంత్రి అనిత టెలికాన్ఫరెన్స్
- ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి
- తీరం దాటే సమయంలో గంటకు 110 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం
- విద్యుత్, మొబైల్ నెట్‌వర్క్ సేవల పునరుద్ధరణకు ప్రత్యేక ఏర్పాట్లు
- సముద్రంలోకి వేటకు వెళ్లొద్దు.. మత్స్యకారులకు హెచ్చరిక
- హోంమంత్రి అనిత

ఏఐ, డీప్‌ఫేక్‌లకు అడ్డుకట్ట వేయాలి..

అమిత్ షాకు చిరంజీవి కీలక విజ్ఞప్తి

- ఏఐ దుర్వినియోగంపై కేంద్ర హోంమంత్రికి విజ్ఞప్తి
- డీప్‌ఫేక్‌లపై చిరంజీవి కీలక విజ్ఞప్తి
- కళాకారుల ఫొటోలు, వీడియోల మార్ఫింగ్‌పై ఆందోళన
- ఏఐ దుర్వినియోగానికి చెక్ పెట్టాలని డిమాండ్
- కఠిన చర్యలకు అమిత్ షా హామీ



2లో

తెలంగాణపై 'మురసు' ప్రభావం..

భారీ వర్షసూచన, 2 జిల్లాలకు రెడ్ అలర్ట్



- రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం
- నల్లగొండ, నాగర్‌కర్నూల్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ
- మూడు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించిన వాతావరణ శాఖ
- సూర్యాపేట, మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాలకు హెచ్చరికలు
- ఏపీని వణికించిన మురసు తుపాను తెలంగాణ వైపు ప్రభావం
- అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు వాతావరణ శాఖ సూచన
- లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక

హైదరాబాద్, అభ్యుదయం

మురసు తుపాను ప్రభావంతో తెలంగాణలోని పలు రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిందిఏపీని వణికిస్తున్న మురసు తుపాను ఇప్పుడు తెలంగాణపై ప్రభావం చూపించబోతుంది. తుపాను ప్రభావంతో తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. నల్లగొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. కాగా.. సూర్యాపేట, మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఈ 3 జిల్లాలకు ఆరంజ్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించిం

బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ప్రభుత్వ శాఖల్లో ఏఐ అనుసంధానం

- వరంగల్, కరీంనగర్, నల్లగొండ సహా జిల్లాల్లో ఐటీ విస్తరణకు అవకాశం
- వ్యవసాయంలో ఏఐతో పంట తెగుళ్ల గుర్తింపు, నివారణకు సూచనలు
- మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా యువత నైపుణ్యాలు పెంచుకోవాలి
- హైదరాబాద్‌కే ఐటీ పరిశ్రమలు పరిమితం కావొద్దు

- అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ శాఖల్లోకి ఏఐ
- గ్రామీణ ప్రాంతాల్లోనూ ఐటీ కంపెనీలకు అవకాశం
- తెలంగాణ యువత ఉద్యోగాల కోసం చూడటం కాకుండా.. ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలి
- నానక్‌రామ్‌గూడలోని షెరటాన్ హోటల్‌లో 'క్యాంపస్
- హబ్ ఏఐ ప్రాడక్ట్' లాంచ్ కార్యక్రమంలో కేటీఆర్
- వైఫల్యాలను అనుభవాలుగా తీసుకొని లక్ష్యాలను సాధించాలి
- ఏఐని దుర్వినియోగం చేయొద్దు.. అవసరమైన చోటే వినియోగించాలి



హైదరాబాద్, అభ్యుదయం

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను భూతంగా చూడొద్దని, మానవాళికి ఉపయోగపడే ఊతంగా, సాధనంగా వినియోగించుకోవాలని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వంలోని అన్ని శాఖలు, వ్యవస్థలతో ఏఐని అనుసంధానం చేస్తామని తెలిపారు. నానక్‌రామ్‌గూడలోని షెరటాన్ హోటల్‌లో సోమవారం నిర్వహించిన క్యాంపస్ హబ్ ఏఐ ఉత్పత్తి ఆవిష్కరణ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు.గ్రామీణ ప్రాంతాలకు చెందిన నలుగురు యువకులు కలిసి క్యాంపస్ హబ్ ఏఐని రూపొందించడం అభినందనీయమని కొనియాడారు.

- మిగతా 2లో పేజీలో

అమిత్ షా.. తెలంగాణకు ఇచ్చిన నిధులెన్ని?:

మంత్రి పొన్నం సూటి ప్రశ్న

- కేంద్ర నిధులపై పొన్నం నిలదీత
- బీజేపీ హామీలపై సూటి ప్రశ్నలు
- SIR ప్రక్రియపై పార్లమెంట్‌లో చర్చకు సవాల్
- అమిత్ షా పర్యటనపై మంత్రి విమర్శలు

మిగతా 2లో



హైదరాబాద్: **అభ్యుదయం** నగరంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడానికే పరిమితమైందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్‌పై అనేక ఆరోపణలు చేసిన అమిత్ షా.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన హామీలపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులెన్ని, రాష్ట్రం నుంచి వసూలు చేస్తున్న పన్నులెన్నో

హైదరాబాద్‌ను క్లీన్ అండ్ ట్రాఫిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దుతాం.. సీఎం రేవంత్

- జీహెచ్ఎంసీతో పాటు ఇతర మున్సిపాలిటీల్లో గ్రీన్ వాటర్ సరఫరా విస్తరణ
- సింగిల్ ఫ్రీ వ్యవస్థ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

- ఆర్ఐఎల్ మార్కెట్ క్యాప్ రూ.1.8 లక్షల కోట్లు అప్
- చెత్త సేకరణపై నిర్లక్ష్యం వహించొద్దు
- అవసరానికి తగ్గట్లు గ్రీన్ ట్యాంకర్లు
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్



హైదరాబాద్, అభ్యుదయం:

హైదరాబాద్ మహానగరాన్ని క్లీన్‌గా, ట్రాఫిక్ ఫ్రీ సిటీగా ఉంచాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నగరంలో ఎక్కడా చెత్త కనిపించకూడదని, చెత్త సేకరణపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు. సోమవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మున్సిపల్ అధికారులతో వివిధ అంశాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

మురసు తుపానుపై విద్యుత్ శాఖ అప్రమత్తం



2లో

- 48 గంటల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణే లక్ష్యం
- విద్యుత్ లైన్లపై ప్రమాదకర చెట్లను వెంటనే తొలగించాలి
- 1912 కాల్‌సెంటర్ 24 గంటలూ అందుబాటులో ఉండాలి
- మూడు డిస్కంల సీఎండీలు, డైరెక్టర్లతో మంత్రి గొట్టిపాటి టెలికాన్ఫరెన్స్

కౌంటింగ్‌లో ప్రతి ఓటునూ కాపాడుకోవాలి

-ప్రజాతీర్పును పరిరక్షించాలి
-జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపై మరింత దృష్టి పెట్టాలి
-ప్రతి ఓటు, ప్రతి వార్డు, ప్రతి డివిజన్ పార్టీకి కీలకమే
-రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి



2లో

బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే అన్ని ప్రభుత్వ శాఖల్లో ఏఐ అనుసంధానం

ఈ నలుగురు యువకులు సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఉద్యోగాలు వెతుకునేవారిగా కాకుండా, ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలనే వారి ఆలోచన ఆదర్శనీయమని అభినందించారు. యువత పెద్ద కలలు కనాలని, కొత్త ఆలోచనలతో ముందుకురావాలని సూచించారు. వైఫల్యాలను అనుభవాలుగా తీసుకొని, వాటి నుంచి పాఠాలు నేర్చుకుంటూ లక్ష్యాలను సాధించాలని సూచించారు.గతంలో తెలంగాణలో ఐటీ రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చామని, ఇప్పుడు ప్రపంచమంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగం నడుస్తున్నదని చెప్పారు. ప్రపంచం ప్రస్తుతం ఏఐ యుగంలోకి అడుగుపెడుతున్నదని, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా మనమూ మారాలని సూచించారు. ఏఐని కేవలం సాంకేతిక అభివృద్ధిగా కాకుండా ప్రజల సమస్యలకు పరిషారం చూపే సాధనంగా ఉపయోగించాలని కోరారు. అవసరమైన చోటే ఏఐని వినియోగించాలని, దుర్వినియోగం చేయకూడదని పేరొన్నారు. కొత్త విషయాలను నేర్చుకోవడంతోపాటు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం, రీ-సిల్లింగ్, అప్-సిల్లింగ్ అవసరమని చెప్పారు.

వ్యవసాయంలో ఏఐతో ప్రయోగాలు

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏఐ వినియోగానికి ప్రాధాన్యం ఇచ్చామని కేటీఆర్ గుర్తుచేశారు. 2020ని 'ఇయర్ ఆఫ్ ఏఐ'గా ప్రకటించి, వ్యవసాయ రంగంలో కృత్రిమ మేధస్సు వినియోగంపై దృష్టి సారించామని తెలిపారు. సిరిసిల్ల ప్రాంతంలోని వీర్నపల్లిలో 'ఏఐ ఫర్ అగ్రికల్చర్ ఇన్నోవేషన్', 'సాగు బాగు' కార్యక్రమాల ద్వారా రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువచేసే ప్రయత్నం చేశామని చెప్పారు. పంట ఆకుల ఫొటోను మొబైల్ ద్వారా పంపితే తెగుళ్లు, వాటి నివారణకు సంబంధించిన సూచనలు అందించే విధానాన్ని ఉదాహరణగా వివరించారు.విద్యావ్యవస్థలో ఏఐ కీలక పాత్ర పోషించనున్నదని చెప్పారు. ప్రతి విద్యార్థీ నేర్చుకునే సామర్థ్యం, అవసరాలు వేర్వేరుగా ఉంటాయని, వాటికి అనుగుణంగా వ్యక్తిగత బోధన అందించేందుకు ఏఐ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పాఠశాలల నిర్వహణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల సమస్యలకు సాంకేతిక పరిషారాలు చూపే ఉత్పత్తుల ఆవిషరణను స్వాగతించారు. క్యాంపస్ హబ్ ఏఐతోపాటు ఇతర ఉత్పత్తులు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

హైదరాబాద్‌కే ఐటీ పరిమితం కావొద్దు

ఐటీ పరిశ్రమల ఏర్పాటు హైదరాబాద్‌కే పరిమితం కాకూడదని కేటీఆర్ చెప్పారు. వరంగల్, కరీంనగర్, నల్లగొండ, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లోనూ ఐటీ సంస్థలు విస్తరించాలని ఆకాంక్షించారు. పరకాలలో డీజీ యోధా సంస్థను స్థాపించి స్థానికంగా సుమారు 267 మందికి ఉపాధి కల్పిస్తున్న రాకేశ్‌ను అభినందించారు. బెల్లంపల్లి, కరీంనగర్ ప్రాంతాల్లో యువత ఐటీ సంస్థలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పిస్తున్న ఉదాహరణలను ప్రస్తావించారు. పట్టుదల, సరైన ప్రణాళిక ఉంటే చిన్న పట్టణాల్లోనూ ఐటీ పరిశ్రమలు అభివృద్ధి చేయవచ్చని చెప్పారు.

అన్నిప్రభుత్వ శాఖల్లో ఏఐ వినియోగం

రెండేండ్ల తర్వాత కచ్చితంగా బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, తాము వచ్చాక అన్ని ప్రభుత్వ శాఖలకు ఏఐని అనుసంధానం చేస్తామని కేటీఆర్ చెప్పారు. వ్యవసాయం, వైద్యం, విద్య సహా అన్ని రంగాల్లో వినియోగానికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించారు. తెలంగాణ వ్యాప్తంగా ఐటీ రంగాన్ని విస్తరించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

మురసు తుపానుపై ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ

అమరావతి, మురసు తీవ్ర తుపాను నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పరిస్థితులను పర్యవేక్షిస్తోందని హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత తెలిపారు. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో ఆమె టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, సహాయక చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. సోమ, మంగళవారాల్లో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుపాను అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము మధ్య ఒంగోలు సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ వెల్లడించిన నేపథ్యంలో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల కలెక్టర్లు అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. తుపాను ప్రభావంతో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. తుపాను తీరం దాటే సమయంలో గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

విద్యుత్, సమాచార వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి:

బలమైన గాలుల కారణంగా విద్యుత్ లైన్లపై చెట్లు విరిగిపడే ప్రమాదం ఉన్నందున ముందుగానే వాటిని తొలగించాలని మంత్రి అనిత అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా, మొబైల్ నెట్‌వర్క్ సేవల్లో అంతరాయాలు ఏర్పడితే వెంటనే పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈదురుగాలులకు విద్యుత్ వైర్లు తెగిపడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తెగిపడిన వైర్లను తాకకుండా దూరంగా ఉండాలని హెచ్చరించారు. ప్రమాదకర పరిస్థితులు కనిపించినా, ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉన్నా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

మురసు తుపానుపై విద్యుత్ శాఖ అప్రమత్తం

అమరావతి,మురసు తుపాను నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా, ప్రాణ, ఆస్తి నష్టాలను సాధ్యమైనంత వరకు నివారించేలా ముందస్తు చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లోని విద్యుత్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. సోమవారం ఏపీసీపీడీసీఎల్, ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీలతో పాటు డిస్కంల ఉన్నతాధికారులు, డైరెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి తుపాను సన్నద్ధతపై సమీక్షించారు.తుపాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు ముందుగానే కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సూచించారు. తుపాను ప్రభావం అధికంగా ఉండే జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని, డిస్కంల సీఎండీలు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితులను పర్యవేక్షి ంచాలని ఆదేశించారు. విద్యుత్ లైన్లపై ఉన్న ప్రమాదకర చెట్ల కొమ్మలను వెంటనే తొలగించి, గాలుల కారణంగా తీగలు తెగిపడటం, ఇతర ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

అవసరమైన సామగ్రి ముందుగానే సిద్ధం:

విద్యుత్ పునరుద్ధరణకు అవసరమైన స్తంభాలు, కండక్టర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, కేబుళ్లు, ఇతర పరికరాలు, యంత్రాలను ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలని మంత్రి గొట్టిపాటి సూచించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు తగిన సంఖ్యలో సిబ్బందిని సిద్ధం చేసుకోవాలన్నారు. అవసరమైతే తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుంచి అదనపు సిబ్బంది, యంత్రాలను రప్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో 48 గంటల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించే లక్ష్యంతో అధికారులు పనిచేయాలని గొట్టిపాటి ఆదేశించారు. ఒక ప్రాంతంలో మరమ్మతులు పూర్తయిన వెంటనే సిబ్బందిని మరో ప్రాంతానికి తరలిస్తూ పనులు వేగవంతం చేయాలన్నారు. విద్యుత్ శాఖతో పాటు రెవెన్యూ, గ్రామ, వార్డు సచివాలయాలు, ఇతర ప్రభుత్వ విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

అప్రమత్తతతో వ్యవహరించండి

సరఫరా శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. మురసు తుపాను ప్రభావంతో నెల్లూరు, ప్రకాశం, మార్కాపురం, బాపట్ల, కృష్ణా జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో, ఆయా జిల్లాల యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజల్ని తక్షణం సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. పోలీస్, రెవెన్యూ, విద్యుత్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు.అవసరం ఉన్న చోట పునరావాస కేంద్రాల ఏర్పాట్లు, తాగునీరు, భారీ వర్షాలకు దెబ్బతిన్న గ్రామీణ రోడ్లను తక్షణం పునరుద్ధరించడం, రోడ్లపై చెట్లు కూలితే తక్షణం తొలగించడం వంటి చర్యల్లో భాగస్వామ్యం కావాలని తెలిపారు. మురసు తుపాను ఈ రోజు తీరం తాకనుందన్న హెచ్చరికల నేపథ్యంలో తన పరిధిలోని అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తుపాను ప్రభావం ఉండనున్న జిల్లాల కలెక్టర్లను అప్రమత్తం చేశారు.

హైదరాబాద్‌ను క్లీన్ అండ్ ట్రాఫిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దుతాం.. సీఎం రేవంత్

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిరోజూ ఇంటింటి నుంచి చెత్త సేకరణ జరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహించినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నిర్మాణ వ్యర్థాల తరలింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. క్యూర్ పరిధిలోని వివిధ ఇండస్ట్రియల్ ఏరియాల్లో చెత్త సేకరణకు ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐలా) అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. నగరంలో నిర్మాణ పనులు, పార్కుల నిర్వహణ, ల్యాండ్ స్కేపింగ్, గార్డెనింగ్‌తోపాటు ఇతర పనులకు ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని సరఫరా చేసే ఉద్దేశంతో గ్రీన్ ట్యాంకర్లను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. నిర్మాణ రంగం, గ్రీనరీ మెయింటెనెన్స్, పార్కుల అభివృద్ధి వంటి అవసరాలకు తాగునీటిని ఉపయోగిస్తున్నారని, దీనికి బదులుగా ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని వినియోగిస్తే తాగునీటి ఆదా చేయొచ్చని పేర్కొన్నారు.

కౌంటింగ్‌లో ప్రతి ఓటునూ కాపాడుకోవాలి

తాడేపల్లి,స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్‌లో ప్రతి ఓటునూ కాపాడుకునేలా పార్టీ నాయకులు, కౌంటింగ్ ఏజెంట్లు పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. ఈనెల 3న జరిగే కౌంటింగ్‌తో పాటు 5న జరగనున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నా నిరుత్సాహపడకుండా, ప్రతి ఓటును, ప్రతి స్థానాన్ని కీలకంగా భావించి పోరాడాలని స్పష్టం చేశారు.

సోమవారం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలతో సజ్జల రామకృష్ణారెడ్డి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార టీడీపీ వ్యవహరిస్తున్న తీరుతో పాటు కౌంటింగ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రాబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల వ్యూహంపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నామినేషన్ల దశ నుంచే అధికార టీడీపీ ప్రజాస్వామ్య వ్యవస్థలను దుర్వినియోగం చేస్తోందన్నారు. గతంలో అక్కడక్కడా కనిపించిన అధికార దుర్వినియోగం ఈసారి వ్యవస్థీకృతంగా జరుగుతోందన్నారు. పోలీసు యంత్రాంగం, ఎన్నికల అధికారులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించారని, కొన్ని చోట్ల టీడీపీ కార్యకర్తల్లా పనిచేశారన్నారు. నామినేషన్ల తిరస్కరణ, బలవంతపు ఉపసంహరణల నుంచి పోలింగ్ రోజు దొంగ ఓట్ల ప్రయత్నాల వరకు అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయన్నారు. ఎన్నికల్లో గరిష్ట స్థాయిలో పోటీ జరిగేలా చూడాల్సిన అధికారులు అందుకు విరుద్ధంగా వ్యవహరించడంతో అనేక చోట్ల గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. మరికొన్ని చోట్ల జెడ్పీటీసీ అభ్యర్థులు లేకుండా జెడ్పీటీసీ ఎన్నికలు జరుగుతున్నాయని చెప్పారు.

అర్నబ్‌తో పోలిస్తే మురసు తుఫాను తక్కువ తీవ్రత

అర్నబ్ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పటికే చాలా వరకు సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని సీఎం తెలిపారు. అర్నబ్ ప్రభావాన్ని ఎదుర్కొనేలా శ్రీకాకుళం నుంచి బాపట్ల వరకు ముందస్తు ఏర్పాట్లు చేశామని, ఇప్పుడు మురసు తుఫాను ప్రభావాన్ని కూడా సమర్థంగా ఎదుర్కోవాలని స్పష్టం చేశారు. అర్నబ్ తుఫాను కారణంగా శ్రీకాకుళం నుంచి కృష్ణా జిల్లా వరకు 31 వేల విద్యుత్ స్తంభాలను క్షేత్రస్థాయికి పంపించామని అధికారులు వివరించారు. మురసు తుఫాను గాలుల ప్రభావం దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లోని సుమారు 8 వేల విద్యుత్ స్తంభాలపై పడే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. విద్యుత్ పునరుద్ధరణ కోసం చెన్నై నుంచి మరో వెయ్యి మంది సిబ్బంది వస్తున్నారని, వారిని నెల్లూరు, ప్రకాశం సహా వివిధ జిల్లాల్లో వినియోగించాలని సీఎం సూచించారు.

పల్నాడులో అత్యధిక వర్షపాతం అంచనా:

మురసు తుపాను ప్రభావంతో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. పల్నాడు జిల్లాలో 30 సెంటీమీటర్లు, ప్రకాశంలో 24, మార్కాపురంలో 19, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో 9 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వివరించారు. ఏలూరులో 9 సెం.మీ., నెల్లూరులో 9 సెం.మీ. మేర వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయన్నారు. భారీ వర్షాలు కురిసే ప్రాంతాల్లో డ్రెయిన్లను ముందుగానే శుభ్రం చేయాలని, వాగులు, వంకలు పొంగి ప్రవహించే ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశించారు. నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టుల పరిధిలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున 30 టీఎంసీల నుంచి 50 టీఎంసీల వరకు నీటి ప్రవాహాలు రావచ్చని అధికారులు అంచనా వేశారు. పులిచింతలలో 18 టీఎంసీల మేర ఫ్లడ్ కుషన్ అందుబాటులో ఉందని, నాగార్జునసాగర్‌కు కూడా భారీగా ప్రవాహాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. గుండ్లకమ్మ ప్రాజెక్టుకు 1.5 లక్షల క్యూసెక్కుల వరకు ఇన్‌ఫ్లో రావచ్చని అంచనా వేస్తున్న నేపథ్యంలో నీటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, మార్కాపురం జిల్లాల్లో వర్షపాతం లోటు ఉన్నందున చెరువులు, రిజర్వాయర్‌లను నింపాలని ఆదేశించారు. దక్షిణ కోస్తా, రాయలసీమ బేసిన్‌లోని జలాశయాల్లో నీటిని నిల్వ చేసుకునేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. మార్కాపురంలోని కంభం చెరువుతో పాటు ఆయా జిల్లాల్లోని మీడియం, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు పూర్తిస్థాయిలో నిండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. పరివాహక ప్రాంతాల నుంచి వచ్చే వరద ప్రవాహాలను కంట్రోల్ రూమ్‌ల ద్వారా పర్యవేక్షించాలని సీఎం సూచించారు.

చెరువులకు గండ్లు పడకుండా చర్యలు:

మురసు తుఫాను ప్రభావం ఉన్న 6 జిల్లాల పరిధిలోని 6,800 చెరువుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

అమిత్ షా.. తెలంగాణకు ఇచ్చిన నిధులెన్ని?:

చెప్పాలని నిలదీశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై తాము చర్చకు సిద్ధమని, బీజేపీ ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు నెలవారీ పింఛన్లు, ఉచిత విద్యుత్, ప్రతి ఇంటికి రూ.15 లక్షలు ఇస్తామన్న హామీ ఏమైందని కేంద్ర హోంమంత్రిని ప్రశ్నించారు. పెట్రోల్ ధరను రూ.50కి తగ్గిస్తామన్న హామీ గుర్తులేదా? అంటూ నిలదీశారు.ఈ సందర్భంగా తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన కరవు దృష్ట్యా కేంద్రం తక్షణమే సహాయం చేయాలని మంత్రి పొన్నం డిమాండ్ చేశారు. దేశంలో 12 ఏళ్ల పాలనలో బీజేపీ ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించిందని పేర్కొన్నారు. అయితే, కాంగ్రెస్ మాత్రం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం కొనసాగిస్తోందని స్పష్టం చేశారు. విదేశీయుల ఓట్లు తొలగించామని బీజేపీ నేతలు చెబుతున్నారని, అయితే ఎంతమందిని దేశం నుంచి పంపించారో చెప్పాలని అమిత్ షాను డిమాండ్ చేశారు. చొరబాటుదారులకు ఓటు హక్కు కల్పించడాన్ని కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ (ꟻ×=) ప్రక్రియపై పార్లమెంట్‌లో చర్చకు సిద్ధమా? అంటూ మంత్రి పొన్నం సవాల్ విసిరారు.అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఓట్లను తొలగించడంపైనే కాంగ్రెస్ ప్రశ్నిస్తోందని మంత్రి చెప్పుకొచ్చారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యాలయాల నుంచే ఓట్ల తొలగింపు ఫారాల పంపిణీ జరుగుతోందని ఆరోపించారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా పాలనలో అంబానీ, అదానీలకు దేశ సంపదను కట్టబెడుతున్నారని విమర్శించారు. దేశంలో మోదీ, అమిత్ షా ట్యాక్స్ నడుస్తోందని ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లో అమిత్ షా పర్యటన పూర్తిగా విఫలమైందని మంత్రి పొన్నం వ్యాఖ్యానించారు.

ఏఐ, డీప్‌ఫేక్‌లకు అడ్డుకట్ట వేయాలి..

అమిత్ షాకు చిరంజీవి కీలక విజ్ఞప్తి

హైదరాబాద్: కేంద్ర హోంమంత్రి అమిత్ షాను మెగాస్టార్ చిరంజీవి, మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈరోజు (సోమవారం) హైదరాబాద్ పర్యటనకు వచ్చిన అమిత్ షాతో వారిద్దరూ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏఐ దుర్వినియోగం, డీప్‌ఫేక్‌లకు అడ్డుకట్ట వేయాలని చిరంజీవి కోరారు. కళాకారులను లక్ష్యంగా చేసుకుని అసభ్యకర రీతిలో ఫొటోలు, వీడియోలను మార్ఫింగ్ చేయడాన్ని కేంద్ర హోంమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు భేటీకి సంబంధించిన వివరాలను మెగాస్టార్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు.

మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ పోస్ట్..

'గౌరవనీయులైన కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. ఏఐ, డీప్‌ఫేక్ టెక్నాలజీల దుర్వినియోగం వల్ల కళాకారుల హక్కులు, గౌరవం, సృజనాత్మక కంటెంట్ తీవ్ర ముప్పును ఎదుర్కొంటున్నాయి. ఈ అంశంపై నాకున్న ఆందోళనలను ఆయనకు వివరించాను. మేము వ్యక్తం చేసిన ఆందోళనలను అమిత్ షా ఎంతో శ్రద్ధగా ఆలకించారు. ఈ సమస్యను అత్యవసరంగా పరిశీలించి, మరింత పటిష్టమైన రక్షణ చర్యలు, కఠినమైన శిక్షలు అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ అంశానికి సంబంధించి లిఖితపూర్వక వినతిపత్రం సమర్పించాలనీ సూచించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఈ వ్యవహారాన్ని సమన్వయం చేసే బాధ్యతను అప్పగించారు. సినీ పరిశ్రమకు ఇది ఒక ప్రోత్సాహకరమైన ముందడుగు. ఈ విషయంలో హామీ ఇచ్చిన అమిత్ షాకు నా కృతజ్ఞతలు. త్వరలోనే కళాకారులకు అర్థవంతమైన, పటిష్టమైన రక్షణ చర్యలు అందుబాటులోకి వస్తాయని ఆశిస్తున్నాను' అని చిరంజీవి పేర్కొన్నారు.

ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి

నేడు ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం
మేయర్ ఓట్ల లెక్కింపునకు 73 టేబుల్లు
కార్పొరేటర్లకు 72 టేబుళ్లు
సాయంత్రానికి తుది ఫలితాలు వెల్లడయ్యే అవకాశం



కర్నూలుకర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికల ఓట్ల లెక్కింపును ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మంగళవారం ఉదయం 8 గంటలకు అథెనా స్కూల్ ప్రాంగణంలోని స్పోర్ట్స్ బిల్డింగ్ (ఇండోర్ స్టేడియం)లో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని వెల్లడించారు. నగరంలోని 68 వార్డుల పరిధిలో 487 పోలింగ్ కేంద్రాల్లో ఆదివారం ఎన్నికలు నిర్వహించగా, 2,58,035 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. మొత్తం 53.77 శాతం పోలింగ్ నమోదైందన్నారు. ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్సులను అథెనా స్కూల్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో భద్రపరిచామని, వాటి రక్షణకు సీసీ కెమెరాల నిఘాతో పాటు రెండు అంచెల పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వివరించారు.

మేయర్ ఓట్లకు 73 టేబుల్లు..

మేయర్ పదవికి 13 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, ఓట్ల లెక్కింపు కోసం 73 టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ప్రతి టేబుల్ వద్ద అభ్యర్థుల తరఫున ఒక్కో ఏజెంట్‌కు మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు.

కార్పొరేటర్ ఓట్లకు 72 టేబుల్లు..

నగరంలోని 68 వార్డులకు గాను 53వ వార్డు ఏకగ్రీవం కాగా, మిగిలిన 67 వార్డుల్లో 299 మంది అభ్యర్థులు పోటీ పడ్డారని తెలిపారు. ఓట్ల లెక్కింపు కోసం 62 వార్డులకు ఒక్కో టేబుల్ ఏర్పాటు చేశామని, ఓటర్ల సంఖ్య అధికంగా ఉన్న 27, 37, 45, 49, 52వ వార్డులకు అదనంగా మరో టేబుల్ చొప్పున ఏర్పాటు చేసినట్లు వివరించారు. కార్పొరేటర్ అభ్యర్థుల ఓట్ల లెక్కింపునకు మొత్తం 72 టేబుళ్లు సిద్ధం చేశామని చెప్పారు. ప్రతి టేబుల్ వద్ద సంబంధిత అభ్యర్థి లేదా ఎన్నికల ఏజెంట్ లేదా కౌంటింగ్ ఏజెంట్లలో ఒక్కరికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు.

నాలుగు రౌండ్లలో ఫలితాలు..

కౌంటింగ్ ప్రక్రియలో తొలుత మేయర్, కార్పొరేటర్ అభ్యర్థులకు సంబంధించిన బ్యాలెట్ పత్రాలను వేరు చేసి, అనంతరం ఓట్ల లెక్కింపు చేపడతారని కమిషనర్ వివరించారు. 25 ఓట్ల చొప్పున 40 కట్టలుగా విభజించి, మొత్తం 1,000 ఓట్లను ఒక రౌండ్‌గా పరిగణిస్తారని తెలిపారు. నాలుగు రౌండ్లలో తుది ఫలితాలు వెలువడే అవకాశం ఉందని, సాయంత్రానికి లెక్కింపు పూర్తవుతుందని అంచనా వేశారు.

ప్రతి కౌంటింగ్ టేబుల్‌కు ఒక సూపర్‌వైజర్‌తో పాటు నలుగురు సహాయక సిబ్బందిని నియమించామని, అదనపు సిబ్బందితో కలిపి మొత్తం 1,000 మందిని కౌంటింగ్ విధులకు కేటాయించినట్లు చల్లా ఓబులేసు వెల్లడించారు.

‘రాప్తాడు బాలిక ఆరోగ్యం మెరుగుపడుతోంది’
- ఎక్స్‌లో మంత్రి లోకేశ్ పోస్ట్



అనంతపురం, నవంబర్ 2: రాప్తాడు ఘటనలో తీవ్రంగా గాయపడిన బాలిక ఆరోగ్య పరిస్థితిపై మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. బాలిక ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోందని, ఈ వార్త తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. విద్యార్థిని త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్న ప్రతి ఒక్కరికీ ఎంతో ఊరటనిచ్చే శుభవార్త అని చెప్పుకొచ్చారు. బాలిక త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారుఈ రోజు ఉదయాన్నే బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రి వైద్యులు.. ఎంతో సంతోషాన్ని కలిగించే వార్త చెప్పారు. అందించారు. రాప్తాడులో ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడిన బాలిక ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోంది. వైద్యుల సూచనలను అర్థం చేసుకుని స్పందిస్తోంది. బాలిక ఆరోగ్యం మెరుగుపడుతోందన్న వార్త నాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. ఇది నాకే కాదు,

ఆ విద్యార్థిని త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్న ప్రతి ఒక్కరికీ ఎంతో ఊరటనిచ్చే శుభవార్త. బాలిక త్వరగా పూర్తిగా కోలుకుని, చిరునవ్వులతో మన ముందుకు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను’ అంటూ ఎక్స్‌లో మంత్రి లోకేశ్ పోస్ట్ చేశారు.

రాప్తాడు నిందితుడిపై కాల్పుల ఘటన..
హైకోర్టుకు న్యాయవాదులు..



అనంతపురం: రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిపై దాడి చేసిన హేమంత్‌పై పోలీసులు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు చేరింది. కాల్పుల ఘటనపై స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించాలంటూ పలువురు న్యాయవాదులు కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఇవాళ (సోమవారం) ఉదయం పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై వెంటనే విచారణ చేపట్టాలని కోరారు. అయితే, పిటిషన్‌ను స్వీకరించిన ధర్మాసనం.. మంగళవారం విచారణ చేపడతామని పేర్కొంది.ఈ సందర్భంగా న్యాయవాదులు పిటిషన్‌లో కీలక విషయాలను ప్రస్తావించారు. ఘటనకు సంబంధించిన వీడియో ఫుటేజ్, సీసీటీవీ రికార్డులు, వైద్య నివేదికలను భద్రపరచాలని కోరారు. ఫోరెన్సిక్ ఆధారాలను కూడా పరిశీలించాలని విన్నవించారు. హేమంత్ వాంగ్మూలాన్ని మెజిస్ట్రేట్ ముందు నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, బాధితుడి వాంగ్మూలం, వీడియో రికార్డింగ్‌ను సీల్డ్ కవర్‌లో హైకోర్టుకు సమర్పించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, డీజీపీ, జిల్లా కలెక్టర్‌తో పాటు మరో తొమ్మిది మందిని ప్రతివాదులుగా చేర్చారు.కాగా, గత శనివారం పదో తరగతి బాలికపై హేమంత్ దాడికి పాల్పడ్డాడు. పాఠశాలలోకి చొరబడి చైన్‌సాతో దాడి చేశాడు. ఈ ఘటనలో బాలిక తల, ముఖం, మెడ సహా శరీరంలోని పలు భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. అతడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన మరో బాలిక కూడా గాయపడింది. అనంతరం హేమంత్ అక్కడి నుంచి పరారయ్యాడు. అతడి కోసం పోలీసులు గాలిస్తుండగా, ఆత్మకూరు అటవీ ప్రాంతంలో ఉన్నట్లు సమాచారం అందింది. అతడిని పట్టుకునేందుకు వెళ్లిన పోలీసులపై హేమంత్ రాళ్లతో దాడి చేశాడు. దీంతో పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో హేమంత్ రెండు కాళ్లలోకి బుల్లెట్లు దూసుకెళ్లాయి. అనంతరం నిందితుడిని అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు

వైసీపీలో మనోవేదనకు గురయ్యా..
ఏపీలో మూడో ప్రత్యామ్నాయ పార్టీ పెడతా: విజయసాయి



విజయవాడ, నవంబర్ 2: వైసీపీలో చాలా మనోవేదనకు గురైనట్లు మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి వ్యాఖ్యానించారు. ఈరోజు(సోమవారం) మీడియాతో మాట్లాడుతూ.. ఏపీ శ్రేయస్సు, అభివృద్ధే లక్ష్యంగా మూడో ప్రత్యామ్నాయ పార్టీ అవతరించబోతుందని ప్రకటించారు. ఈనెల11న కొత్త పార్టీ పేరు ప్రకటిస్తానని.. అన్ని వర్గాల వారికి అధికారం కట్టబెట్టేలా పనిచేస్తానని తెలిపారు. టీటీడీ బోర్డులో తాను , ఓవీ రమణ పనిచేశామని.. టీటీడీ అభివృద్ధిలో తాము భాగస్వామ్యంతో సమర్థవంతంగా పని చేశామనే ఆత్మసంతృప్తి ఉందన్నారు. తాను ప్రకటించే పార్టీలో రమణ చేరాలని నిర్ణయించడం చాలా సంతోషమన్నారు. వైసీపీలో తాను నేషనల్ జనరల్ సెక్రటరీగా పని చేశానని.. ఇప్పుడు కొత్త పార్టీలో రమణ కూడా అదే పోస్ట్‌లో ఉంటారని చెప్పారు. ఏపీ వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి కొత్తపార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పార్టీ ఆవిర్భావం తరువాత చేరికలు ఉంటాయని వివరించారు. మిత్రుడు రమణతో కలిసి పార్టీని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

టీటీడీకి స్పెసిఫైడ్ అథారిటీని నియమిస్తూ ఏపీ ప్రభుత్వం జీవో..

నవంబర్ 11వ తేదీ.. 11 గంటలు.. 11 నిమిషాలు.. 11 సెకన్లపై వస్తున్న ట్రోల్స్ గురించి మాజీ ఎంపీ వివరణ ఇచ్చారు. ‘నేను ఎవరినీ కించ పరిచేందుకు ఇలా పెట్టలేదు. మాకు మూహూర్త బలం అలా వచ్చిందని పండితులు చెప్పారు. ఆ ప్రకారం నేను 11-11-26 న 11 గంటల, 11 నిమిషాల, 11 సెకన్లకు కొత్త పార్టీ ప్రకటిస్తా. ఎవరో భుజాలు తడుముకుంటే నేను ఏమీ చేయలేను. నేను మెంటార్‌గా ఉండి.. అన్ని వర్గాల వారికి అధికారం కట్టబెట్టేలా పని చేస్తా. ప్రజల ఆశీర్వాదంతో ఏపీలో మూడో ప్రత్యామ్నాయంగా ఎదిగి చూపిస్తాం’ అని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు.

మున్సిపల్ ఎన్నికల్లో అక్రమాలు..
కోర్టు తలుపులు తడతాం



ఏజెంట్లపై దాడులు.. విచ్చలవిడిగా రిగ్గింగ్: పులివెందులలో మొత్తం 80 పోలింగ్ బూత్‌లకు గాను 70 చోట్ల వైఎస్సార్‌సీపీ ఏజెంట్లను లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారని, కొన్నిచోట్ల బూత్‌లలో నుంచి బయటకు లాగి దాడులు చేశారని తెలిపారు. పోలీసుల సహకారంతోనే బయటి ప్రాంతాల నుంచి వచ్చిన టీడీపీ గూండాలు స్వైరవిహారం చేశారని, ఓటర్ల నుంచి స్లిప్పులు లాక్కుని విచ్చలవిడిగా రిగ్గింగ్‌కు పాల్పడ్డారని ఆరోపించారు. స్థానిక అధికారులు, పోలీసుల సమక్షంలోనే వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు నిరసన తెలిపినప్పటికీ ఫలితం లేకపోయిందని వివరించారు.

వైఖరిపై తీవ్ర అసంతృప్తి: 70 బూత్‌లలో తీవ్రస్థాయిలో అక్రమాలు జరిగాయని ఆధారాలతో సహా చూపించినప్పటికీ, రాజుల కేవలం 4 బూత్‌లలో మాత్రమే రీపోలింగ్‌కు ఆదేశించి చేతులు దులుపుకోవడం కంటితుడుపు చర్యేనని జగన్ మండిపడ్డారు. ఇలాంటి చర్యలతో ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల ప్రజలకు నమ్మకం ఎలా ఉంటుందని ప్రశ్నించారు.రాష్ట్రవ్యాప్తంగా ఒకే తరహా దౌర్జన్యాలు: పులివెందులకే పరిమితం కాకుండా కడప, అనంతపురం, తిరుపతి, కర్నూలు, చిత్తూరు, ఒంగోలు, గుంటూరు, నెల్లూరు, విశాఖపట్నం, విజయవాడ కార్పొరేషన్లతో పాటు మాచర్ల, చిలకలూరిపేట, వినుకొండ, కుప్పం, నంద్యాల, సూళ్లూరుపేట, పలాస, నందిగామ తదితర మున్సిపాల్టీల్లోనూ అధికార పార్టీ యథేచ్ఛగా దౌర్జన్యాలకు ఒడిగట్టిందని జగన్ వివరించారు.అధర్మంపై న్యాయపోరాటం: ఎన్నికల అక్రమాలకు సంబంధించిన అన్ని దృశ్య, వీడియో ఆధారాలను సేకరించామని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వైఎస్సార్‌సీపీ తరఫున కోర్టుల ద్వారా న్యాయపోరాటం చేస్తామని ప్రకటించారు. ఎంత ఆలస్యమైనా చివరికి ధర్మం, న్యాయమే గెలుస్తాయని వైఎస్ జగన్ ధీమా వ్యక్తం చేశారు.

మురసు తుఫాన్..
ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
: ఎస్‌డీఎంఏ ఎండీ



అమరావతి, నవంబర్ 02: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మురసు తీవ్ర తుఫాన్‌గా మారిందని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ, ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్ తెలిపారు. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. గడిచిన 6 గంటల్లో గంటకు 22 కిమీ వేగంతో ఈ తుఫాన్ కదులుతుందని అన్నారు. సోమవారం అర్ధరాత్రి తర్వాత నెల్లూరు – నరసాపురం మధ్య ఒంగోలు సమీపంలో ఈ తుఫాన్ తీరాన్ని దాటే అవకాశం ఉందని చెప్పారు.ఆర్టీజీఎస్, విపత్తుల నిర్వహణ సంస్థ సమన్వయంతో నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం నెల్లూరుకు 160 కిమీ, చెన్నైకి 180 కిమీ, కావలికి 180 కిమీ, ఒంగోలుకు 210 కిమీ, మచిలీపట్నానికి 240 కిమీ దూరంలో మురసు తుఫాన్ కేంద్రీకృతమైందని విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ పేర్కొన్నారు.

పోలీసులు చంపకపోతే
నేనే చంపుతా’..
రాప్తాడు ఉన్మాదికి చికిత్సపై బాధితురాలి ఫ్రెండ్ ఫైర్



అనంతపురం, నవంబర్ 2: రాప్తాడులో విద్యార్థినిపై అత్యంత పాషవికంగా దాడి చేసిన నిందితుడికి చికిత్స అందించడంపై బాధితురాలి స్నేహితురాలు ఆగ్రహం వ్యక్తం చేసింది. తన స్నేహితురాలిపై దారుణంగా దాడి చేసిన నిందితుడికి చికిత్స ఎలా చేస్తారని.. పోలీసులు చంపకపోతే తానే చంపుతానంటూ ఫైర్ అయ్యింది. ఇలాంటి నిందితులకు చికిత్స చేస్తే తమలాంటి వారి పరిస్థితి ఏంటని బాలిక ప్రశ్నించింది. పోలీసులే ఆస్పత్రికి తీసుకువచ్చి చికిత్స అందిస్తున్నారని తెలిసినప్పుడు బాధేసిందంటూ ఆవేదన చెందింది.ఉన్మాదిని అక్కడే చంపేసి పాతేసి ఉంటే సంతోషించేవాళ్లమని బాలిక పేర్కొంది.

చికిత్స అందించకుండా నిందితున్ని చంపేస్తేనే న్యాయం జరిగినట్లని తెలిపింది. ఉదయం 10:30 గంటల సమయంలో విద్యార్థులంతా క్లాసులో ఉన్నప్పుడు తన స్నేహితురాలిపై ఒక్కసారిగా రంపంతో వచ్చి దాడి చేశాడంటూ కన్నీరుమున్నీరుగా విలపించింది. నిందితుడిని కఠినంగా శిక్షించాలని.. ఆస్పత్రిలో అతడికి చికిత్స అందించకూడదని బాధితురాలి స్నేహితురాలు డిమాండ్ చేసింది.

హైకోర్టులో బేషరతు క్షమాపణలు చెప్పిన ఇమ్రాన్ ఖాన్



న్యూఢిల్లీ: సర్‌కు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనల్లో నటుడు ఇమ్రాన్ ఖాన్ పాల్గొన్న విషయం తెలిసిందే. ఆ కేసులో ఆయన ముంబై హైకోర్టు ముందు బేషరతు క్షమాపణలు చెప్పారు. అమెరికా పౌరుడివై ఉండి ఎలా నిరసనల్లో పాల్గొన్నావని కోర్టు ఆయన్ను మంద లించింది. చీఫ్ జస్టిస్ మహేశ్ చంద్ర నేతృత్వంలో బెంచ్ ఆ కేసును విచారించింది. ఒకవేళ భారతీయ వ్యక్తి అమెరికాలో నిరసన చేపడితే, అప్పుడు ఆ దేశం ఎలా రియాక్ట్ అయి ఉండేదని కోర్టు ప్రశ్నించింది. నిరసన ప్రదేశానికి ఎందుకు వెళ్లావని కోర్టు అడిగింది. భారత పౌరుల హక్కులు, ఓసీఐ కార్డు హోల్డర్ల మధ్య చాలా తేడా ఉందని, నిరసనల కోసం అక్కడకు వెళ్లావా లేక మరేదైనా పని ఉందా అని కోర్టు ప్రశ్నించింది.నిరసనలతో సంబంధం లేదని ప్రకటన చేయాలని కోర్టు పేర్కొన్నది. ఎందుకంటే నిరసన అనేది సర్ ప్రక్రియకు వ్యతిరేకంగా జరుగుతోందని, దానికి మీకు ఎటువంటి సంబంధం లేదని కోర్టు చెప్పింది. మీరు భారతీయ పౌరుడు కాదు కాబట్టి, ఆ నిరసనల్లో పాల్గొనడం చట్ట వ్యతిరేకం అవుతుందని కోర్టు పేర్కొన్నది. ఒకవేళ అమెరికాలోనే భారతీయ పౌరుడు నిరసనలో పాల్గొని ఉంటే, అప్పుడు ఆ వ్యక్తిని తక్షణమే విమానం ఎక్కించేవాళ్లు అని కోర్టు అభిప్రాయపడింది.ఇమ్రాన్ ఖాన్ క్షమాపణలు చెప్పడంతో ఈ కేసులో విచారణను డిసెంబర్ 7వ తేదీకి వాయిదా వేశారు. భారత్‌ను విడిచి వెళ్లాలని గతంలో ప్రభుత్వం ఇచ్చిన నోటీసులను పెండింగ్‌లో పెట్టింది. అక్టోబర్ 28వ తేదీలోగా ఇమ్రాన్ దేశం విడిచి వెళ్లాలని విదేశాంగ శాఖ గతనెలలో ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.

తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేయాలి.. లీకేజీల నివారణకు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలి



హనుమకొండ, నవంబర్ 2 జిల్లాలో రానున్న రోజుల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ముందస్తుగానే పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం, భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉన్నందున ప్రతి నివాస ప్రాంతానికి సరిపడా రక్షిత మంచినీరు అందేలా ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.

సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో మున్సిపల్, ఇరిగేషన్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని చెరువులు, ట్యాంకుల్లో అందుబాటులో ఉన్న నీటి సామర్థ్య వివరాలను ఇరిగేషన్ అధికారులు వివరించారు.కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలు, పట్టణ వార్డుల్లో తాగునీటి సరఫరా తీరును అధికారులు క్షేత్రస్థాయిలో క్రమం తప్పకుండా పర్యవేక్షించాలన్నారు. నీటి వృథాను అరికట్టేందుకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలని, నీటి సరఫరా సమయంలో పైపులైన్లలో లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. పైపులైన్లు, కార్ వాష్ సర్వీసులు తదితర ప్రాంతాల్లో నీటి వృథాను అరికట్టాలని సూచించారు.ప్రతి నెలా సమీక్షా సమావేశాలు నిర్వహించి ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే సమస్యలపై కార్యాచరణ రూపొందించుకోవాలని, అందుబాటులో ఉన్న నీటి వనరుల్లో ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం ఎంపీడీఓలతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి వచ్చిన దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలనను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. వీబీ-జీ రామ్ జీ పథకంలో గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులైన జాబ్ కార్డు దారులందరికీ ఉపాధి కల్పించాలని, కూలీలు అధిక సంఖ్యలో పనులకు హాజరయ్యేలా ఎంపీడీఓలు పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ వెంకన్న, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, డీఎంహెచ్ఓ అధికారులు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

ఓటు బచావో -- దేశ్ బచావో కార్యక్రమంలో వరంగల్ డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్

ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ నిరంతర పోరాటం -- మహమ్మద్ అయూబ్



న్యూఢిల్లీ, నవంబర్ 1 : దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగ విలువలను, పౌరుల ఓటు హక్కును పరిరక్షించాలనే లక్ష్యంతో ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు న్యూఢిల్లీలో ఆదివారం నిర్వహించిన “ఓటు బచావో -- దేశ్ బచావో” కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ఓటర్ల హక్కులకు భద్రత కల్పించడం ప్రధాన లక్ష్యాలుగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొని పలు అంశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

ఈ సందర్భంగా మహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రాణాధారమని, దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఓటుకు సమాన ప్రాధాన్యత ఉండాలని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలకు తావులేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం ఉండాలని అన్నారు.ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టాలంటే పారదర్శకత, జవాబుదారీతనం అత్యంత అవసరమని, ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని స్పష్టం చేశారు.
రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ సంస్థల స్వతంత్రతను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన తన పోరాటాన్ని కొనసాగిస్తుందని తెలిపారు. ఏఐసీసీ, టీపీసీసీ నాయకత్వం చేపడుతున్న ప్రజాస్వామ్య పరిరక్షణ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.వరంగల్ జిల్లా నుంచి కూడా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పార్టీ ఆశయాలు, సిద్ధాంతాల సాధనతో పాటు ప్రజాస్వామ్య పరిరక్షణ కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వాములవుతున్నారని మహమ్మద్ అయూబ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ, టీపీసీసీ నాయకులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేబుల్ టీవీ జర్నలిస్టులకు పాత విధానంలోనే అక్రిడిటేషన్లు కల్పించాలి

వారంలోగా సమస్యలు పరిష్కరించకపోతే సెక్రటేరియట్ ముట్టడిస్తాం కేబుల్ టీవీ జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సమాచార శాఖ కార్యాలయం ముట్టడి.. ధర్నా

హైదరాబాద్, నవంబర్ 2 కేబుల్ టీవీ జర్నలిస్టులకు గతంలో అమలు చేసిన విధానంలోనే అక్రిడిటేషన్లు కల్పించాలని ుఖజెజీఎ 143 రాష్ట్ర నాయకులు మారుతి సాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేబుల్ టీవీ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ ప్రక్రియను పాత పద్ధతి లో కొనసాగించాలని కోరుతూ సోమవారం కేబుల్ టీవీ జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మారుతి సాగర్ మాట్లాడుతూ గతంలో ప్రతి జిల్లాకు నాలుగు అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చేవారని, ప్రస్తుతం ఆ సంఖ్యను రెండుకు తగ్గించారని పేర్కొన్నారు.

ప్రతి జిల్లాలో సమాచార శాఖ అధికారులు క్షేత్రస్థాయి వెరిఫికేషన్ పూర్తి చేసినప్పటికీ, తప్పుడు సమాచారం అందించడం వల్ల కేబుల్





టీవీ, ఐపీటీవీ ఛానళ్లను వేర్వేరుగా విభజించి ఇప్పటివరకు ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేయలేదని ఆయన ఆరోపించారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా కేబుల్ టీవీ, ఐపీటీవీలను వేర్వేరుగా చూడకుండా ఒకే ప్రాతిపదికన అక్రిడిటేషన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

ధర్నా నేపథ్యంలో స్పందించిన ఐ అండ్ పీఆర్ కమిషనర్ ముకుంద రెడ్డి వారం రోజుల్లోగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సాగర్ తెలిపారు. దీంతో ఆందోళనను తాత్కాలికంగా విరమించినట్లు పేర్కొన్నారు. ఇచ్చిన గడువులోగా సమస్యలు పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని, అవసరమైతే సచివాలయాన్ని కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ కేబుల్ టీవీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాచర్ల గోపి, వివిధ ఛానళ్ల సీఈఓలు సుభాష్, భానుప్రసాద్, విష్ణుష్ గౌడ్, గుండ్ల శ్రీనివాస్, ప్రతాప్, భరత్, బొజ్జ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

95-95-95 లక్ష్యాల సాధనతో వరంగల్ జిల్లాకు ‘సురక్షిత్ జిల్లా’ గుర్తింపు

- **సురక్షిత్ ప్లస్’ హోదా సాధనే తదుపరి లక్ష్యం**
- **గర్భిణులకు తొలి త్రైమాసికంలోనే హెచ్‌ఐవీ, సిఫిలిస్, హెచ్‌బీఎస్‌ఏజీ పరీక్షలు తప్పనిసరి**
- **వ్యాధి ముందస్తు గుర్తింపు, సకాలంలో చికిత్సపై కలెక్టర్ సత్య శారద దిశానిర్దేశం**

వరంగల్, నవంబర్ 2
హెచ్‌ఐవీ నివారణ, నియంత్రణ కార్యక్రమాల అమలులో వరంగల్ జిల్లా మరో కీలక మైలురాయిని అధిగమించింది. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (ఛీూజూ) నిర్దేశించిన 95-95-95 లక్ష్యాలను సాధించి ‘సురక్షిత్ జిల్లా’ హోదాను పొందడం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమన్వయ కృషికి గుర్తింపుగా నిలిచింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఽణూజ)లో జిల్లా కలెక్టర్ సత్య శారద అధ్యక్షతన సన్మాన కార్యక్రమం (సమ్మాన్ సమారోహ్), జుఎఎూ క్లినికల్ కమిటీ సమావేశం, నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా 95-95-95 లక్ష్యాల సాధనలో కీలక పాత్ర పోషించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రాజి రెడ్డిని జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ స్వప్న మాధురి, సహయోగి ప్రతినిధి మంజుల సమక్షంలో జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (ఛీూజూ) నుంచి అందిన ప్రశంసాపత్రాన్ని అందజేసి జిల్లా సాధించిన విజయాన్ని అభినందించారు.





‘సురక్షిత్ ప్లస్’ దిశగా సమష్టి కృషి అవసరం

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 95-95-95 లక్ష్యాలను సాధించడం ఒక ముఖ్యమైన విజయమని, ఇదే స్ఫూర్తితో వరంగల్ జిల్లాను త్వరలోనే ‘సురక్షిత్ ప్లస్’ హోదా దిశగా తీసుకెళ్లాలని సూచించారు. ఇందుకోసం వైద్య ఆరోగ్య శాఖలోని అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, హెచ్‌ఐవీ నివారణ, గుర్తింపు, చికిత్స, నిరంతర పర్యవేక్షణ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.ముఖ్యంగా ప్రతి గర్భిణీకి గర్భధారణ మొదటి త్రైమాసికంలోనే హెచ్‌ఐవీ, సిఫిలిస్, హెచ్‌బీఎస్‌ఏజీ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గర్భధారణ ప్రారంభ దశలోనే వ్యాధులను గుర్తిస్తే అవసరమైన వైద్య చికిత్సను సకాలంలో అందించవచ్చని, తద్వారా తల్లి నుంచి బిడ్డకు వ్యాధులు సంక్రమించే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. తల్లి ఆరోగ్యంతో పాటు పుట్టబోయే శిశువు ఆరోగ్య పరిరక్షణకు ముందస్తు పరీక్షలు, వైద్య పర్యవేక్షణ అత్యంత కీలకమని స్పష్టం చేశారు.


తల్లి నుంచి బిడ్డకు వ్యాధుల సంక్రమణ నివారణపై ప్రత్యేక దృష్టి

జుఎఎూ క్లినికల్ కమిటీ సమావేశంలో తల్లి నుంచి బిడ్డకు హెచ్‌ఐవీ, సిఫిలిస్ వ్యాధులు సంక్రమించకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై సమగ్రంగా చర్చించారు. గర్భిణులకు నిర్ణీత సమయంలో పరీక్షలు నిర్వహించడం, వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించడం, ప్రసవం వరకు నిరంతర వైద్య పర్యవేక్షణ కొనసాగించడం వంటి అంశాలపై కమిటీ సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమాల అమలులో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపైనా సమీక్షించారు.

కుష్ఠు వ్యాధి గుర్తింపు సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించిన రాష్ట్ర పరిశీలకులు

ఽ1.50 లక్షల గృహాలు, 6.05 లక్షల మందికి పరీక్షలు.. 10 మందికి కుష్ఠు వ్యాధి నిర్ధారణ

హనుమకొండ, నవంబర్ : హనుమకొండ జిల్లాలో నిర్వహిస్తున్న కుష్ఠు వ్యాధి గుర్తింపు కార్యక్రమం (ఎల్‌సీడీసీ) సర్వేను రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ విజయ నిర్మల క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అడిషనల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మదన్ మోహన్‌రావుతో కలిసి హనుమకొండ పట్టణంలోని బోడగుట్ట, సోమిడి, లష్కర్ సింగారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కాజీపేట దర్గా బస్తీ దవాఖాన, వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరుగుతున్న ఇంటింటి సర్వేను పర్యవేక్షించారు.
ఈ సందర్భంగా సర్వే నిర్వహిస్తున్న వైద్య సిబ్బందితో మాట్లాడి ఇంటింటి సర్వే విధానం, కుష్ఠు వ్యాధి అనుమానిత లక్షణాల గుర్తింపు ప్రక్రియను పరిశీలించారు. సర్వేలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా ప్రతి ఇంటిని సందర్శించి, ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా పరీక్షించాలని సూచించారు. అనుమానిత లక్షణాలు ఉన్నవారిని వెంటనే గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వ్యాధి నిర్ధారణ అయిన వారికి తగిన చికిత్స అందించాలని తెలిపారు.జిల్లాలో ఇప్పటివరకు 1,50,402 గృహాలను సందర్శించి సుమారు



6.05 లక్షల మందిని పరీక్షించినట్లు అధికారులు తెలిపారు. వీరిలో 1,200 మందిని అనుమానితులుగా గుర్తించగా, 10 మందికి కుష్ఠు వ్యాధి నిర్ధారణ అయినట్లు వెల్లడించారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు.కుష్ఠు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చని రాష్ట్ర పరిశీలకులు తెలిపారు. ప్రజలు ఆరోగ్య సిబ్బందికి సహకరించి సర్వేకు అవసరమైన పూర్తి వివరాలను అందించాలని కోరారు. నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా సర్వేను నాణ్యతతో పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.
ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ సృజన, డాక్టర్ వివేక్ వర్ధన్, డాక్టర్ అనిత, డాక్టర్ రజా హైదర్, వంగర వైద్యాధికారులు డాక్టర్ రహమాన్, డాక్టర్ రూబీనా, డీహెచ్ఈఓ సందెల శ్రీనివాస్, డీపీఎంఓలు రవీందర్, ఎల్లయ్య, దేవ్‌సింగ్, సువార్త, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లెప్రసీ సోడల్ అధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనజాతీయ గౌరవ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: గిరిజనుల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, స్వాతంత్ర్య పోరాటంలో వారి పాత్రను ప్రజలకు తెలియజేసే ఉద్దేశంతో నవంబర్ 1 నుంచి 15వ తేదీ వరకు జనజాతీయ గౌరవ దివస్ వేడుకలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో జనజాతీయ గౌరవ దివస్ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజనుల గొప్ప చరిత్ర, వారసత్వ సంపద, సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా చేసిన పోరాటం, త్యాగాలు, గిరిజన సమాజ అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని పేర్కొన్నారు.

నవంబర్ 2 నుంచి 15వ తేదీ వరకు జిల్లాలోని పాఠశాల లు, కళాశాలలు, వసతి గృహాలు, గిరిజన గ్రామాల్లో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు గిరిజన చరిత్ర, స్వాతంత్ర్య పోరాటంపై వ్యాసరచన, చిత్రలేఖనం, నినాదాలు, కథలు, కవితలు, క్విజ్ పోటీలు నిర్వహించాలని సూచించారు.

అదేవిధంగా గిరిజన కళలు, చేతివృత్తులు, సంగీతం, నృత్యాలపై ప్రత్యేక కార్యక్రమాలు, గిరిజన కళా ప్రదర్శనలు, పర్యావరణ పరిరక్షణ, మొక్కల నాటడం, పారిశుద్ధ్య



కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన గిరిజన ప్రముఖులు, కళాకారులను సన్మానించాలని తెలిపారు.నవంబర్ 15న భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకొని జనజాతీయ గౌరవ దివస్‌ను ఘనంగా నిర్వహించి ఆయనకు ఘన నివాళులు అర్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విక్టర్, డిఆర్డిఓ దామోదర్ రెడ్డి, సీఈవో చందర్, ఎక్సైజ్ సూపరిండెంట్ ముకుంద రెడ్డి, డిఆర్ఓ పాండు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మొబైల్ ఫోన్ల రికవరీలో కామారెడ్డి పోలీసుల రికార్డు

రాష్ట్రంలోనే జిల్లా ప్రథమ స్థానం

కమిషనరేట్లు మినహా జిల్లాల వారీగా మొదటి స్థానంలో కామారెడ్డి జిల్లా

కామారెడ్డి జిల్లా

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్

సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ బాధితుల బాధ్యతను తమ బాధ్యతగా స్వీకరించిన కామారెడ్డి జిల్లా పోలీసులు మొబైల్ ఫోన్ల రికవరీలో అరుదైన ఘనత సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ కమిషనరేట్లను మినహాయిస్తే, జిల్లాల ప్రాతిపదికన మొబైల్ ఫోన్ల రికవరీలో కామారెడ్డి జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని జిల్లా ఎస్పీ హర్షం వ్యక్తం చేశారు మొబైల్ ఫోన్ పోయిందని లేదా చోరీకి గురైందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సులభంగా తిరిగి పొందవచ్చని కామారెడ్డి జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు. ప్రస్తుత డిజిటల్ కాలంలో మొబైల్ ఫోన్ అనేది కేవలం సమాచార సాధనం మాత్రమే కాకుండా బ్యాంకింగ్ వివరాలు, వ్యక్తిగత ఫోటోలు, కీలకమైన డేటాను కలిగి ఉండే అత్యంత ముఖ్యమైన పరికరమని ఆయన పేర్కొన్నారు. ఫోన్ పోగొట్టుకోవడం వల్ల వ్యక్తిగత భద్రతకు, గోప్యతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నందున, జిల్లా పోలీసు యంత్రాంగం మొబైల్ ఫోన్ల రికవరీపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని వివరించారు.

బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలనే లక్ష్యంతో ఇన్‌స్పెక్టర్ సంపత్ పర్యవేక్షణలో, ఆర్ఎస్ఐ బాలరాజు మరియు ఐదుగురు కానిస్టేబుళ్లతో కూడిన ప్రత్యేక సాంకేతిక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ బృందం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రతి నెల సగటున 150 కు పైగా మొబైల్ ఫోన్లను రికవరీ చేస్తూ బాధితుల్లో నమ్మకాన్ని పెంపొందిస్తోందని కొనియాడారు.

జిల్లాలో రికవరీల గణాంకాలను వెల్లడిస్తూ.. ఇటీవల నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గత 45 రోజుల్లోనే ?42.24 లక్షల విలువైన 264 మొబైల్ ఫోన్లను రికవరీ చేశామని, అలాగే ఈ ఏడాది ఇప్పటివరకు సుమారు ?2.23 కోట్ల విలువైన 1397 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. గత ఏడాది కూడా సుమారు ?3 కోట్ల విలువైన 1,834 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశామని గుర్తుచేశారు.

సీఈఐఆర్ పోర్టల్ అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు కామారెడ్డి జిల్లాలో మొత్తం 5678 మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి, గుర్తించి సుమారు ?9.08 కోట్ల విలువైన ఫోన్లను బాధితులకు విజయవంతంగా అప్పగించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా మొబైల్ రికవరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన



ప్రత్యేక బృందాన్ని ఆయన అభినందించారు.

మొబైల్ ఫోన్ పోయిన వెంటనే ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని, కాలయాపన చేయకుండా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు, దుర్వినియోగం కాకుండా సిమ్ కార్డును బ్లాక్ చేయాలని సూచించారు. అనంతరం సిఈఐఆర్ పోర్టల్‌లో ఫోన్ ఐఎంఈఐ నంబర్‌ను బ్లాక్ చేయాలని కోరారు. పోయిన మొబైల్ ఫోన్ల ద్వారా సైబర్ మోసాలు జరిగే అవకాశం ఉన్నందున, గుర్తుతెలియని లింకులు, అనుమానాస్పద కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

రికవరీ అయిన మొబైల్ ఫోన్లను పొందేందుకు బాధితులు తమ వద్ద ఉన్న సంబంధిత ధ్రువపత్రాలతో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్ఎస్ఐ బాలరాజు (ఫోన్: 87126 86114) ని సంప్రదించి తమ మొబైల్ ఫోన్లను పొందవచ్చని తెలిపారు.

వార్షిక తనిఖీల్లో భాగంగా రాజంపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్

పోలీస్ పనితీరులో నిర్లక్ష్యానికి తావులేకుండా సమర్థవంతమైన సేవలు అందించాలి







కామారెడ్డి జిల్లా జిల్లా ఎస్పి యం.రాజేష్ చంద్ర ఐపిఎస్ కామారెడ్డి జిల్లాలో పోలీస్ శాఖ పనితీరును మరింత మెరుగుపరచడంతో పాటు, ప్రజలకు అత్యుత్తమ మరియు సమర్థవంతమైన పోలీస్ సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ రాజంపేట పోలీస్ స్టేషన్‌ను సంద ర్శించి సమగ్ర తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ముందుగా నిర్వహించిన పరేడ్ ను ఎస్పీ పరిశీలించి, సిబ్బందికి విధుల నిర్వహణకు సంబంధించి పలు కీలక సూచనలు, మార్గదర్శకాలను అందజేశారు. టెలికాన్ఫరెన్స్ ద్వారా సిబ్బందికి అందుతున్న సమాచా రం, సూచనలు సక్రమంగా చేరుతున్నాయా లేదా అనే విషయాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా వినియోగించుకుంటూ విధుల నిర్వహణలో అత్యుత్తమ సమన్వయం, అప్రమత్తతతో పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో సుదీర్ఘంగా మాట్లాడి, వారు నిర్వహిస్తున్న విధులు, అనుసరిస్తున్న విధానాలు, విధుల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సమస్యలను తెలుసుకుంటూ, విధి నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులను సమర్థవం తంగా అధిగమిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.రాజంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల తీరు, అనుమా నిత వ్యక్తులు, రౌడీషీటర్ల వివరాలు, వారి కదలికలపై సిబ్బందిని అడిగి తెలుసు కుని, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. అనుమాని తులపై నిరంతరం నిఘా ఉంచాలని, అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడే వారి పై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు.ఈ తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డ్ ల నిర్వహణ కేసు ఫైళ్లు, క్రైమ్ రికార్డులు, ఎఫ్ఐఆర్‌ల నమోదు , కేసును డైరీలు, పెండింగ్ కేసులు మరియు వివిధ రికార్డుల నిర్వహణను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలిం చారు. రికార్డులను ఎప్పటిక ప్పుడు నవీకరిస్తూ అత్యంత క్రమబద్ధంగా నిర్వహిం చాలని, పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కేసులోనూ నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. గ్రామస్థాయిలో వీపీఓ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ పోలీస్-ప్రజల మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు.మహిళలు మరియు చిన్నారుల భద్రతకు అత్యక ప్రాధాన్యత ఇస్తూ, షీ టీమ్స్ ద్వారా క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

జాతీయ వేదికపై ఐ వి వై విద్యార్థుల పతకాల పంట!

డెహ్రాడూన్‌లో రోప్ స్కిప్పింగ్ నేషనల్ పోటీల్లో సత్తా.. 3 స్వర్ణాలు, ఒక రజతం, 2 కాంస్యాలు కైవసం

కరీంనగర్

జాతీయ స్థాయిలో ఐ వి వై× (సీబీఎస్ఈ)హైస్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో నిర్వహించిన ఇండియన్ రోప్ స్కిప్పింగ్ ఫెడరేషన్ (×=ాఖీ) నేషనల్ ఫెడరేషన్ కప్ పోటీల్లో ఆరు పతకాలను సాధించి పాఠశాలకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకొచ్చారు.రోప్ స్కిప్పింగ్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మూడు స్వర్ణాలు, ఒక రజతం, రెండు కాంస్య పతకాలను సాధించారు.అండర్-17 విభాగంలో వి. సాయి తేజ స్పీడ్ స్ప్రింట్ ఈవెంట్‌లో స్వర్ణ పతకం సాధించగా, సింగిల్ డబుల్ అండర్ ఈవెంట్‌లో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. టీమ్ ఫ్రీస్టైల్ ఈవెంట్‌లో పి. క్రుతిక్ కుమార్, ఎస్. శ్రేయాన్ష్ స్వర్ణ పతకాలు సాధించి జట్టు ప్రతిభను చాటారు.రజత, కాంస్యాలతో ,అండర్-10 విభాగంలో జి. త్రిషుల్ రెడ్డి సింగిల్ డబుల్ అండర్ ఈవెంట్‌లో రజత పతకం సాధించాడు. అండర్-12 విభాగంలో శ్రేయాన్ పటేల్ స్పీడ్ స్ప్రింట్ ఈవెంట్‌లో కాంస్య పతకాన్ని అందుకున్నాడు.విద్యార్థుల విజయంపై పాఠశాల చైర్మన్ పసుల మహేష్ హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో విద్యార్థులు పతకాలు సాధించడం పాఠశాలకు గర్వకారణమని, వారి కృషి, పట్టుదలకు ఈ విజయం నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ విజయానికి విద్యార్థుల నిరంతర సాధన, క్రమశిక్షణతో పాటు పీఈటీ ఉపాధ్యాయుల కృషి ఎంతో దోహదపడిందని వారు పేర్కొన్నారు .జాతీయ వేదికపై ఐ వి వై విద్యార్థులు సాధించిన ఈ విజయంతో పాఠశాలలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.

టేక్రియాల్ చెరువులో నిమజ్జన వ్యర్థాలను తొలగించాలని మున్సిపల్ చైర్పర్సన్ ఆదేశం





కామారెడ్డి జిల్లా

కామారెడ్డి పట్టణంలోని టేక్రియాల్ చెరువులో నిమజ్జనం అనంతరం పేరుకుపోయిన వ్యర్థాలను వెంటనే తొలగించాలని మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ సంబంధిత మున్సిపల్ అధికారులను ఆదేశించారు. చెరువు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, నీటి కాలుష్యాన్ని నివారించడానికి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ నిమజ్జన వ్యర్థాలను పూర్తిస్థాయిలో తొలగించి, చెరువు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని అధికారులకు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ లలిత చిట్టిబాబు, డిఈ హన్మంత్ రావు,ఏఈ వేణు ప్రసాద్,శానిటేషన్ ఇంచార్జ్ ప్రశాంత్, నాయకులు రాములు, సంజీవ్ స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

త్రోవ పై పోరాటం...?

ప్రభుత్వ అధికారుల తీరుపై .బాధితుల ఆవేదన ...?





కరీంనగర్ కొడిమ్యాల మండలంశ్రీరా ముల పల్లె గ్రామపంచాయతీ పరిధిలో ఇంటి నెంబరు 7- 111 ముందు రోడ్డుపై గోడ నిర్మించినారు. కాసిడి దేవేందర్ రెడ్డి మరియు భాగ్యమ్మ వీళ్ళి ద్దరూ ప్రభుత్వ అధికారులైన ఎంపీడీవో,ఎస్సై, ఎస్పీ, కలెక్టర్, మరియు గ్రామ సెక్రెటరీ కి పలుమార్లు ప్రభుత్వ అధికారు లకు ఫిర్యాదు చేసిన కూడా ఏ లాంటి చర్యలు తీసుకోలేకపో తున్నారు. ఉ మెంతుల వెంక టమ్మ మరియు భర్త ఉమెంతుల నరసింహారెడ్డి, పై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన కూడా విచారణ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారు. ఉమెంతుల వెంకటమ్మ భర్త నరసింహారెడ్డి వీళ్లకు గ్రామ పెద్దలు చెప్పిన కూడా వినటం లేదు. పలుమార్లు ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేసిన కూడా ఏ లాంటి చర్యలు లేవు మూడు నెలలు నుండి ఇబ్బంది పెడుతున్నారు. అని బాధితుల ఆవేదన ఇకనైనా ప్రభుత్వ అధికారులు పట్టించుకోవాలని కోరుతున్నారు.

మురసు తుఫాన్ ఎఫెక్ట్..


విజయవాడ డివిజన్‌లో పలు రైళ్ల రద్దు..



అమరావతి: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన మురసు తుఫాన్ ఆంధ్రప్రదేశ్ వైపు దూసుకొస్తోంది. సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము మధ్య ఒంగోలు సమీపంలో తుఫాన్ తీరం దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో రైల్వే శాఖ అప్రమత్తమైంది. మురసు తుఫాన్ ప్రభావంతో విజయవాడ డివిజన్ పరిధిలో పలు రైళ్ల సర్వీసులను రద్దు చేసింది. సోమ, మంగళవారాల్లో నడవాల్సిన తొమ్మిది రైళ్ల సర్వీసులను నిలిపివేసింది.వీటిలో విజయవాడ-గూడూరు, గూడూరు-విజయవాడ, గుంటూరు-తెనాలి, తెనాలి-గుంటూరు రైళ్లు ఉన్నాయి. అలాగే, సోమవారం నడవాల్సిన తెనాలి-రేపల్లె రైలు సర్వీసును కూడా రద్దు చేశారు. మరోవైపు, మంగళవారం నడవాల్సిన రేపల్లె-మార్కాపురం రోడ్, మార్కాపురం రోడ్-రేపల్లె రైలు సర్వీసులనూ రద్దు చేశారు. తుఫాన్ నేపథ్యంలో ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా రైల్వే శాఖ ముందస్తు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. రైళ్ల రాకపోకలకు సంబంధించిన తాజా సమాచారాన్ని తెలుసుకున్న తర్వాతే ప్రయాణం ప్రారంభించాలని ప్రయాణికులకు సూచిస్తున్నారు.


ఒంగోలు ప్రజలు అలర్ట్..

తుఫాన్ తీరం దాటనుంది..!



ఆంధ్రప్రదేశ్‌లో మురసు తీవ్ర తుపాను ప్రభావం కొనసాగుతోంది. బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఈ తుపాను గత ఆరు గంటల్లో గంటకు 10 కిలోమీటర్ల వేగంతో కదులుతున్నట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. సోమవారం సాయంత్రం 4.30 గంటల సమయానికి నెల్లూరుకు 100 కిలోమీటర్లు, కావలికి 120 కిలోమీటర్లు, తిరుపతి, ఒంగోలుకు 160 కిలోమీటర్లు, బాపట్లకు 180 కిలోమీటర్ల దూరంలో తుపాను కేంద్రీకృతమై ఉంది.ఈ తుపాను సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము మధ్య ఒంగోలు సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తుపాను తీరం దాటే సమయంలో గంటకు 100 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరించారు.మురసు తుపాను ప్రభావంతో దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. తీర ప్రాంత ప్రజలు వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

చౌటుప్పల్‌లో జోగిని హత్య కేసు ఛేదించిన పోలీసులు.. ఇద్దరి అరెస్ట్



యాదాద్రి, నవంబర్ 11: జిల్లాలోని చౌటుప్పల్‌లో జోగిని సుధాకర్ హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ హత్య కేసులో ప్రమేయం ఉన్న పవన్, హర్షిత్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 1,319 గ్రాముల బంగారం, 3.600 కిలోల వెండి, రూ.9లక్షల నగదుతోపాటు కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి.. విచారిస్తున్నారు.పోలీసుల కథనం ప్రకారం.. జోగిని సుధాకర్ అసలు పేరు రాళ్లబండ సుధాకర్, అతడి స్వస్థలం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలం పుట్టపాక. సుధాకర్.. జోగినిగా, పండుగల సమయంలో పూజారిగా పని చేస్తూ చౌటుప్పల్‌లో నివసిస్తున్నారు. అవివాహితుడైన అతడు బంధువుల్లోని ఇద్దరు పిల్లలను దత్తత తీసుకున్నారు. అయితే సుధాకర్ తరచూ అసోంలోని శక్తిపీఠం కామాఖ్య ఆలయానికి తరచూ వెళ్లి వస్తూ ఉంటారు.

ఈ నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన హర్షిత్, పవన్‌లు ఆయన వద్ద శిష్యులుగా చేరారు. శనివారం అర్ధరాత్రి జోగిని సుధాకర్ గొంతు నులుమి వారు హత్య చేశారు. అనంతరం డబ్బు, నగదు, కారుతో వారు ఉడాయించారు. దీంతో సుధాకర్ బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతడి నివాసం సమీపంలోని సీసీటీవీ కెమెరాలను జల్లెడ పట్టారు. ఈ నేపథ్యంలో పవన్, హర్షిత్ నిందితులుగా గుర్తించారు. కారులో పరారవుతున్న వారిని పోలీసులు అరెస్ట్ చేశారు.

టికెట్ ధరలు ఎక్కువగా ఉంటే విమానాల్లో వెళ్లొద్దు: సుప్రీం కోర్టు



విమాన టికెట్ ధరల విషయంలో దాఖలైన ఓ పిటిషన్‌పై సుప్రీం కోర్టు తాజాగా ఘాటు వ్యాఖ్యలు చేసింది. ధరలు ఎక్కువగా అనిపిస్తే విమాన ప్రయాణాలు చేయొద్దని తేల్చి చెప్పింది. అంతకుముందు పిటిషనర్ తరఫు న్యాయవాది మాట్లాడుతూ విమాన టికెట్ల చార్జీలు ఈ మధ్య కాలంలో 700 శాతం మేర పెరిగాయని తెలిపారు. విమానయానం కూడా అత్యవసర సేవే అని చెప్పారు. కాబట్టి టికెట్ ధరల్లో భారీ పెరుగుదల రాజ్యాంగంలోని 14 అధీకరణను (సమానత్వ హక్కు) ఉల్లంఘిస్తోందని చెప్పే ప్రయత్నం చేశారు.ఈ క్రమంలో జస్టిస్ విక్రమ్ నాథ్ నాయకత్వంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. అలాంటప్పుడు విమాన ప్రయాణాలు చేయొద్దని స్పష్టం చేసింది. మరోమాటకు తావు లేకుండా మరో కేసుపై దృష్టిసారించింది. టికెట్ ధరల నియంత్రణకు సంబంధించి భారతీయ వాయుయాన్ అధినియమ్-2026 పేరిట ఇటీవల కేంద్రం కొత్త నిబంధనలు తీసుకొచ్చిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది జనవరి 1 నుంచీ ఇవి అమల్లోకి రానున్నాయి. అత్యవసర సందర్భాల్లో మాత్రమే కేంద్రం ధరల నియంత్రణకు ఉపక్రమించేలా ఈ నిబంధనలను రూపొందించారు. మిగతా సందర్భాల్లో ధరలను మార్కెట్ పరిస్థితులకు వదిలిపెట్టేందుకు కేంద్రం నిర్ణయించింది.ఇంధన ధరలు పెరుగుతున్న నేపథ్యంలో టికెట్ ధరలు పెంచక తప్పదని ఇండిగో ఎయిర్‌లైన్స్ సంస్థ సీఈఓ విల్లీ వాల్ష్ ఇటీవల పేర్కొన్న విషయం తెలిసిందే. రూపాయి మారకం విలువ తగ్గడం, ఇంధన ఖర్చులు పెరగడం తమకు భారంగా మారాయని ఆయన అన్నారు. ధరలు పెంచడం మినహా తమకు మరో మార్గం లేదని అన్నారు. అయితే, విమానయానం అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఇక సెప్టెంబర్ త్రైమాసికంలో ఇండిగో ఎయిర్‌లైన్స్ రూ.1897 కోట్ల నష్టాలను చవి చూసింది.

తెలంగాణలో లక్ష మంది విద్యార్థులకు ఉచిత ఏఐ, క్లౌడ్ శిక్షణ: మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్, నవంబర్ 2: తెలంగాణలో లక్ష మంది విద్యార్థులకు ఉచితంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్ శిక్షణ అందించనున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 'తెలంగాణ ఏఐ అండ్ క్లౌడ్ స్కిల్లింగ్ ఇనిషియేటివ్'లో భాగంగా అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్) సహకారంతో టాస్క్ ఆధ్వర్యంలో ఈ శిక్షణను చేపట్టనున్నట్లు చెప్పారు. ప్రభుత్వానికి, కళాశాలలకు, విద్యార్థులకు ఎలాంటి ఆర్థిక భారం లేదని.. రాష్ట్రంలోని 643 టాస్క్ అనుబంధ కళాశాలల్లో శిక్షణ అందిస్తామని వెల్లడించారు.విద్యార్థులకు ఏఐ, డేటా ఇంజినీరింగ్, మెషిన్ లెర్నింగ్, జనరేటివ్ ఏఐలో శిక్షణ ఇవ్వనున్నట్లు మంత్రి చెప్పుకొచ్చారు. ఇంజినీరింగ్ విద్యార్థులతో పాటు ఆర్ట్స్, కామర్స్ విద్యార్థులకూ ప్రత్యేక కోర్సులను అందుబాటులో ఉంటాయన్నారు. తద్వారా ఏడాది పాటు 900కు పైగా డిజిటల్ కోర్సులను విద్యార్థులు ఉచితంగా వినియోగించుకునే అవకాశం ఉంటుందన్నారు.
గ్లోబల్ సర్టిఫికేషన్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు డిస్కౌంట్ వోచర్లు అందిస్తామన్నారు. విద్యార్థులకు హ్యాకథాన్లు, ఇండస్ట్రీ కనెక్ట్ సెషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన అర్హులకు ప్రత్యేక జాబ్ మేళాలు నిర్వహిస్తామన్నారు. కళాశాల అధ్యాపకులకూ ప్రపంచస్థాయి ఏఐ, క్లౌడ్ శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు.
లక్ష మంది యువతకు అంతర్జాతీయ స్థాయి సాంకేతిక నైపుణ్యాలను అందించడమే లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

జగన్ చేసిన పని దేశ చరిత్రలో ఇదే తొలిసారి



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయకపోవడంపై టీడీపీ ఎమ్మెల్సీ వర్ల రామయ్య విమర్శలు గుప్పించారు. ఓటు వేసేందుకు బెంగళూరు నుంచి హెలికాప్టర్‌లో వచ్చిన జగన్.. ఓటు హక్కును వినియోగించుకోకుండానే వెనుదిరిగారని మండిపడ్డారు. ఓ రాజకీయ పార్టీ అధ్యక్షుడు ఇలా ఓటింగ్‌ను బహిష్కరించడం భారతదేశ చరిత్రలో ఇదే తొలిసారని వర్ల పేర్కొన్నారు.ఈ సందర్భంగా వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి బెయిల్‌పై జగన్ ప్రశ్నలు లేవనెత్తడాన్ని వర్ల ప్రస్తావించారు. బెయిల్‌పై ఉన్న దస్తగిరి ఎన్నికల వేళ బయట ఎలా తిరుగుతున్నారని ప్రశ్నించిన జగన్.. తానూ 14 ఏళ్లుగా షరతులతో కూడిన బెయిల్‌పైనే ఉన్నారనే విషయాన్ని గ్రహించాలని చురకలు అంటించారు. జగన్‌పై రూ.43 వేల కోట్ల ప్రజాధనం దోపిడీకి సంబంధించి 12 సీబీఐ ఛార్జిషీట్లు ఉన్నాయని, అయినా బెయిల్‌పై ఉండి ముఖ్యమంత్రి అయ్యారని ఎద్దేవా చేశారు. పులివెందులలో తన పిన్ని ఓడిపోతున్నారనే మానసిక వేదనతోనే జగన్ నిన్న ఆ విధంగా ప్రవర్తిస్తూ ఆరోపణలు చేశారని అన్నారు. పులివెందులలో జరిగిన ఘటనలపై సీరియస్ యాక్షన్ తీసుకోలేదని ఫిర్యాదు చేసినట్లు వర్ల తెలిపారు.
మరోవైపు, మున్సిపల్ ఎన్నికల వేళ వైసీపీ నేతలు, కార్యకర్తలు అరాచకం సృష్టించారని ఎమ్మెల్సీ వర్ల రామయ్య దుయ్యబట్టారు. ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించేలా ఫ్యాన్ పార్టీ నాయకులు వ్యవహరించిన తీరు దుర్మార్గమని అన్నారు. దీనిపై రాష్ట్ర ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విజయవాడలో వైసీపీ నేత దేవినేని అవినాశ్ ఎన్నికల విధులకు ఆటంకం కలిగించారనీ ఎమ్మెల్సీ ఆరోపించారు. అవినాశ్ స్థానికంగా ఓటరు, అభ్యర్థి కాదని, అయినా ఆయన పోలింగ్ బూత్‌లోకి ప్రవేశించారని చెప్పారు. ఇది ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఈ మేరకు దేవినేని అవినాశ్‌పైనా ఫిర్యాదు చేస్తామని ఎమ్మెల్సీ వర్ల రామయ్య స్పష్టం చేశారు.

కౌంటింగ్ కేంద్రానికి వచ్చే అభ్యర్థులు తప్పక సూచనలు పాటించాలి



ఎమ్మిగనూరు , స్థానిక సంస్థల ఎన్నికలు లో భాగంగా నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ను నవంబర్ 3వ తేదీన మంగళవారం బనవాసి నవోదయ విద్యాలయ కేంద్రం లో చేపట్టినట్లు అసిస్టెంట్ ఎలక్షన్ అథారిటీ అధికారిమున్సిపల్ కమీషనర్ ఎన్. గంగిరెడ్డి సోమవారం మీడియా కు తెలిపారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అభ్యర్థులు కు సమావేశం నిర్వహించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబరు 1 వ తేదీన ఎన్నికలు సజావుగా జరిగాయని 3వ తేది ఉదయం 7గం, లకు కౌంటింగ్ మొదలు అవుతుందని,అందుకు అనుగుణంగా పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్ లు వారికిచ్చిన పాస్ లను తీసుకుని కౌంటింగ్ ప్రారంభం కాకముందే రావాలని సూచించారు. అభ్యర్థులు, ఏజెంట్ లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని,కౌంటింగ్ కేంద్రం లోకి ఎటువంటి మొబైల్ ఫోన్స్, కెమెరాలకు అనుమతి లేదని తెలిపారు.

ఏజెంట్ లు తమ కు ఇచ్చిన గుర్తింపు కార్డ్ లేకుంటే లోపలికి అనుమతించబడదన్నారు. ఫలితాలు వెలువడిన తరువాత ఎటువంటి అల్లర్లు చేసిన అట్టి వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. కనుక అందరూ తప్పకుండా సూచనలు పాటించాలన్నారు



తగ్గిన బంగారం ధరలు..

సోమవారం ఉదయం బంగారం ధరలు తగ్గుదలను నమోదు చేశాయి. ఉదయం 10 గంటల సమయంలో బంగారం ధరలు ఎలా ఉన్నాయో పరిశీలిద్దాం..

గుడ్‌న్యూస్.. తగ్గిన బంగారం ధరలు..

బంగారం కొనాలనుకునే వారికి శుభవార్త. సోమవారం బంగారం ధరలు చెప్పుకోదగిన స్థాయిలో తగ్గుదల నమోదు చేశాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, సోమవారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,42,910గా ఉంది గత సెషన్‌తో పోల్చుకుంటే పది గ్రాములకు రూ.1420 మేర తగ్గింది.

ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,31,000గా ఉంది గత సెషన్‌తో పోల్చుకుంటే పది గ్రాములకు రూ.1300 మేర తగ్గింది.

ఈ సీజన్‌లో కంజంక్టివైటిస్ పట్ల జాగ్రత్తగా ఉండాల్సిందే.. అసలేంటిది.. ఎలా వస్తుంది..?



వర్షాకాలం ప్రారంభమైతే కళ్లకు సంబంధించిన ఇన్‌ఫెక్షన్లు పెరగడం సాధారణమే. వాటిలో ముఖ్యంగా కంజంక్టివైటిస్ (పింక్ ఐ) కేసులు ఎక్కువగా కనిపిస్తుంటాయి. చాలామంది దీనిని చిన్న సమస్యగా తీసుకున్నప్పటికీ, ఇది అత్యంత వేగంగా ఒకరి నుంచి మరొకరికి వ్యాపించే అంటువ్యాధి. సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే కంటి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. అందుకే లక్షణాలను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.కంటి గుండ్రని భాగాన్ని, కనురెప్పల లోపలి భాగాన్ని కప్పి ఉండే పారదర్శక పొరను కంజంక్టివా అంటారు. ఈ పొరలో ఇన్‌ఫ్లమేషన్ లేదా ఇరిటేషన్ ఏర్పడిన పరిస్థితినే కంజంక్టివైటిస్‌గా పిలుస్తారు. ఇది వైరస్‌లు, బ్యాక్టీరియా లేదా అలెర్జీ కారణంగా వస్తుంది. వర్షాకాలంలో గాలిలో తేమ ఎక్కువగా ఉండటం, వైరస్‌లు, బ్యాక్టీరియా విస్తరించడానికి అనుకూల వాతావరణం ఉండటం వల్ల ఈ ఇన్‌ఫెక్షన్ కేసులు పెరుగుతాయి.

అంటువ్యాధి..

కంజంక్టివైటిస్ ఒక అంటువ్యాధి కావడంతో బాధితులతో సన్నిహితంగా ఉండటం, వారి చేతి రుమాళ్లు, తువ్వాళ్లు వంటి వ్యక్తిగత వస్తువులను పంచుకోవడం ద్వారా కూడా ఇతరులకు వ్యాపించే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలో ఒకటి లేదా రెండు కళ్లలో ఎర్రబడటం, కళ్ల నుంచి నీరు లేదా జిగురు వంటి స్రావం రావడం, కనురెప్పలు వాపు రావడం, మంట లేదా ఇసుక పడినట్లు గరుకుగా అనిపించడం, ముఖ్యంగా అలెర్జీ కారణంగా వచ్చినప్పుడు దురద, వెలుతురును చూడలేకపోవడం, చూపు మసకబారడం, కొన్నిసార్లు కంటి నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. ప్రతి ఒక్కరిలో అన్ని లక్షణాలు కనిపించవు. అయితే కళ్లు ఎర్రబడటం లేదా చికాకు ఎక్కువసేపు కొనసాగితే నిర్లక్ష్యం చేయకూడదు.

జాగ్రత్తలు పాటించాలి..

కంజంక్టివైటిస్‌ను నివారించడంలో వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో కీలకం. కళ్లను చేతులతో తాకడం లేదా రుద్దడం మానుకోవాలి. చేతులను తరచూ సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. తువ్వాళ్లు, చేతి రుమాళ్లు, కంటి మేకప్ వస్తువులను ఇతరులతో పంచుకోవద్దు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించే సమయంలో రక్షణ కళ్లజోడు ధరించడం మంచిది. కళ్లు ఎర్రబడినా లేదా దురదగా అనిపించినా కాంటాక్ట్ లెన్స్‌లను ఉపయోగించకూడదు. కంజంక్టివైటిస్ సోకిందని అనుమానం వచ్చినప్పుడు కళ్లను రుద్దకూడదు. మూసిన కనురెప్పలపై ఐస్ ప్యాక్‌ను కొద్దిసేపు ఉంచితే ఉపశమనం లభిస్తుంది. కళ్ల నుంచి స్రావం వస్తే కాటన్ బాల్ లేదా ఒకసారి మాత్రమే ఉపయోగించే టిష్యూ పేపర్‌తో శుభ్రం చేసుకోవాలి. ఇన్‌ఫెక్షన్ పూర్తిగా తగ్గే వరకు కాంటాక్ట్ లెన్స్‌లను ధరించకూడదు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం కూడా అవసరం.అయితే కొన్ని లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. మూడు రోజులకుపైగా కళ్ల ఎర్రదనం, స్రావం, చికాకు కొనసాగడం, చూపు మసకబారడం, తీవ్రమైన కంటి నొప్పి లేదా వెలుతురును చూడలేకపోవడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. సమయానికి చికిత్స తీసుకోవడం ద్వారా సమస్య మరింత తీవ్రమవకుండా నివారించవచ్చు.

భారీ నష్టాలతో ప్రారంభమైన సూచీలు..

300 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్



పశ్చిమాసియాలో మళ్లీ మొదలైన ఉద్రిక్తతలు మదుపర్లకు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇరాన్-అమెరికా యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరిగాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర ఏకంగా 4 శాతం పెరిగి 79 డాలర్లకు చేరుకుంది.

భారీ నష్టాలతో ప్రారంభమైన సూచీలు.. 300 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్

పశ్చిమాసియాలో మళ్లీ మొదలైన ఉద్రిక్తతలు మదుపర్లకు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇరాన్-అమెరికా యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరిగాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర ఏకంగా 4 శాతం పెరిగి 79 డాలర్లకు చేరుకుంది. ఈ నేపథ్యంలో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో కదలాడుతున్నాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 95.74గా ఉంది

ర్యాష్ డ్రైవింగ్ కేసు.. మాజీ మంత్రి అప్పలరాజు కుమారుడి అరెస్

గత సెషన్ ముగింపు (77,569)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 500 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత కొద్దిగా పుంజుకుంది. ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 345 పాయింట్ల నష్టంతో 77,224 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడుతోంది. ప్రస్తుతం 98 పాయింట్ల నష్టంతో 24,108 వద్ద కదలాడుతోందిసెన్సెక్స్, నిఫ్టీలో కల్యాణ్ జువెల్లర్స్, ఎల్ అండ్ టీ ఫైనాన్స్, టీసీఎస్, యూనియన్ బ్యాంక్, భెల్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి

ఐసీఐసీఐ లాంబార్డ్, ఏంజెల్ వన్, భారత్ డైనమిక్స్, హెచ్‌డీఎఫ్‌సీ ఏఎంసీ, అవెన్యూ సూపర్ మార్కెట్ మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 190 పాయింట్ల నష్టంతో ఉంది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 208 పాయింట్ల నష్టంతో ఉంది.



సంతాన లోపం సమస్యలకు మహిళలే కాదు, పురుషులు కూడా కారణమే..

గర్భధారణకు ముందే కొన్ని ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం వల్ల సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చికిత్స తీసుకునే అవకాశం ఉంటుంది. పురుషుల్లో సంతానలేమికి సంబంధించిన కారణాలు కూడా గర్భధారణలో అడ్డంకిగా మారుతాయి. అయితే చాలామంది దీనిపై వైద్యులను సంప్రదించడానికి వెనుకాడుతుంటారు. గర్భధారణకు ముందు చేసే ఫెర్టిలిటీ పరీక్షలు వీర్యకణాల నాణ్యత, హార్మోన్ల సమతుల్యత, జీవనశైలి ప్రభావం సీమెన్ అనాలిసిస్..వీర్య పరీక్ష (సీమెన్ అనాలిసిస్) పురుషులకు అత్యంత ముఖ్యమైన పరీక్షల్లో ఒకటి. దీని ద్వారా వీర్యకణాల సంఖ్య, వాటి కదలిక (మోటిలిటీ), ఆకృతి (మార్ఫాలజీ) వంటి అంశాలను పరిశీలిస్తారు. ఈ పరీక్షలో ఏవైనా అసాధారణతలు కనిపిస్తే సంతానోత్పత్తి సామర్థ్యం తగ్గే అవకాశం ఉండటంతో, వైద్యుల సలహా మేరకు తదుపరి పరీక్షలు లేదా జీవనశైలిలో మార్పులు అవసరం అవుతాయి. హార్మోన్ పరీక్షలు కూడా గర్భధారణ ప్రణాళికలో ఎక్కువగా మహిళల ఆరోగ్యంపైనే దృష్టి పెడతారు. అయితే విజయవంతమైన గర్భధారణలో పురుషుల సంతానోత్పత్తి ఆరోగ్యం కూడా అంతే కీలక పాత్ర పోషిస్తుంది. అయినప్పటికీ చాలామంది పురుషులు అవగాహన లేకపోవడం లేదా సంకోచం కారణంగా ఫెర్టిలిటీ పరీక్షలను నిర్లక్ష్యం చేస్తుంటారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, తండ్రి కావాలని భావించే ప్రతి పురుషుడు కీలకమైనవే. టెస్టోస్టెరాన్, ఎఫ్ఎస్‌హెచ్ (ఖీూఎ), ఎల్‌హెచ్ (ూఎ) వంటి హార్మోన్లు వీర్యకణాల ఉత్పత్తిలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. వీటిలో అసమతుల్యత ఉంటే లైంగిక ఆసక్తి, వీర్యకణాల నాణ్యత, మొత్తం పునరుత్పత్తి ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది. ముందుగానే గుర్తిస్తే తగిన చికిత్స ప్రారంభించవచ్చు.

జీవనశైలి..

పురుషుల జీవనశైలి కూడా ఫెర్టిలిటీపై ప్రభావం చూపుతుంది. ధూమపానం, మద్యం సేవించడం, నిద్రలేమి, అధిక ఒత్తిడి, ఊబకాయం, వ్యాయామం లేకపోవడం వంటి అలవాట్లు వీర్యకణాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. అందువల్ల ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం, ప్రతిరోజూ వ్యాయామం చేయడం, ధ్యానం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవడం వంటి మార్పులు అవసరం. అలాగే గత వైద్య చరిత్రను కూడా పరిశీలించడం ముఖ్యం. మధుమేహం, థైరాయిడ్ సమస్యలు, వెరికోసెల్, గతంలో వచ్చిన ఇన్‌ఫెక్షన్లు వంటి ఆరోగ్య సమస్యలు కూడా పురుషుల ఫెర్టిలిటీని ప్రభావితం చేస్తాయి. వీటిని ముందుగానే గుర్తించడం ద్వారా సరైన చికిత్స అందించవచ్చు.

ఫైబర్ కావాలంటే కేవలం చియా గింజలు మాత్రమే కాదు, ఇవి కూడా పనిచేస్తాయి..

చియా గింజలు ఫైబర్‌కు మంచి మూలంగా పేరుపొందాయి. అందుకే స్మూతీలు, పుడ్డింగ్‌లు, బ్రేక్‌ఫాస్ట్ బౌల్స్‌లో వీటిని చాలామంది తరచూ ఉపయోగిస్తుంటారు. అయితే ఫైబర్ పొందడానికి చియా గింజలే ఒక్కటే మార్గం కాదు. రోజూ ఒకే ఆహారం తీసుకోవడం విసుగుగా అనిపించినా, లేదా చియా గింజలు జీర్ణవ్యవస్థకు సరిపోకపోయినా, వాటికి బదులుగా మరికొన్ని ఫైబర్ అధికంగా ఉండే గింజలను ఆహారంలో చేర్చుకోవచ్చు. ఇవి జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతోపాటు శరీరానికి ప్రత్యేక ప్రయోజనాలను అందిస్తాయి.

అవిసె గింజలు..

పోషకాహార నిపుణుల ప్రకారం అవిసె గింజలు (ఫ్లాక్స్ సీడ్స్) చియా గింజల కంటే ఎక్కువ ఇన్‌సాల్యూబుల్ ఫైబర్‌ను కలిగి ఉంటాయి. అలాగే లిగ్నాన్స్ అనే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ మొక్కల సమ్మేళనాలు వీటిలో సమృద్ధిగా ఉంటాయి. ఇవి పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మలబద్ధకాన్ని తగ్గించడం, మల విసర్జనను క్రమబద్ధీకరించడం వంటి ప్రయోజనాలను అందిస్తాయి. సబ్జా గింజలు (బాసిల్ సీడ్స్) చియా గింజలతో పోలిస్తే ఫైబర్ కొద్దిగా తక్కువగా ఉన్నప్పటికీ, నీటిని ఎక్కువగా పీల్చుకునే సామర్థ్యం కలిగి ఉంటాయి. దీంతో ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలుగుతుంది. ముఖ్యంగా సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారికి ఇవి చియా గింజల కంటే మృదువైన ప్రత్యామ్నాయంగా ఉపయోగపడతాయి.

ఇసబ్‌గోల్..ఇసబ్‌గోల్ (సైలియం హస్క్)లో చియా గింజల కంటే ఎక్కువ సాల్యూబుల్ ఫైబర్ ఉంటుంది. రోజువారీ ఫైబర్ అవసరాన్ని పెంచుకోవాలనుకునేవారికి ఇది మంచి ఎంపిక. అలాగే మలబద్ధకం, విరేచనాలు వంటి రెండు సమస్యలను నియంత్రించడంలో కూడా ఇది సహాయపడుతుంది. జీర్ణవ్యవస్థ పనితీరును సమతుల్యం చేయడంలో ఇసబ్‌గోల్‌ను సహజమైన పరిష్కారంగా చాలాకాలంగా ఉపయోగిస్తున్నారు. ఫైబర్ కోసం ఒక్క చియా గింజలపైనే ఆధారపడాల్సిన అవసరం లేదు. వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితి, జీర్ణవ్యవస్థ అవసరాలను బట్టి అవిసె గింజలు,ఆహారంలో చేర్చుకోవడం ద్వారా కూడా తగిన ఫైబర్‌ను పొందడంతోపాటు పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు

షారుఖ్ ఖాన్ పుట్టినరోజు కానుక.. ‘


కింగ్’ నుంచి తొలి పాట విడుదల, రొమాన్స్‌తో పాటు యాక్షన్ అదుర్స్



బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ తన 61వ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు ప్రత్యేక కానుక అందించారు. ఆయన నటిస్తున్న అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రం ‘కింగ్’ నుంచి తొలి పాట ‘తూ మిల్ జాయే’ను చిత్రబృందం విడుదల చేసింది. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో షారుఖ్ సరసన దీపికా పదుకొణే కథానాయికగా నటిస్తున్నారు. రొమాన్స్, యాక్షన్ అంశాలను కలగలిపి రూపొందించిన ఈ పాట విడుదలైన వెంటనే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. ‘తూ మిల్ జాయే’ పాట ప్రారంభంలోనే షారుఖ్ ఖాన్ తనదైన శైలిలో చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంటోంది. “నేను హంతకుడిని కాదు.. ప్రేమికుడిని” అంటూ ఆయన చెప్పే మాటలతో పాట మొదలవుతుంది. ఆ తర్వాత ప్రకృతి అందాల మధ్య షారుఖ్, దీపికా పదుకొణే మధ్య సాగే రొమాంటిక్ సన్నివేశాలు కనువిందు చేస్తాయి.ఇదే సమయంలో ప్రత్యర్థులతో షారుఖ్ తలపడే యాక్షన్ దృశ్యాలను కూడా పాటలో చూపించారు. చివర్లో ఆయన చెప్పే “ఈసారి గుండెల్లో మంట రగిలింది.. ఇప్పుడు ప్రపంచాన్ని తగలబెట్టకుండా ఆగదు” అనే డైలాగ్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. మొత్తంగా ఈ పాటలో ప్రేమ, భావోద్వేగాలు, యాక్షన్‌కు సమాన ప్రాధాన్యం ఇచ్చినట్లు కనిపిస్తోంది. ఈ పాటకు సచిన్--జిగర్ సంగీతం అందించారు. అరిజిత్ సింగ్, మధుబంతి బాగ్చి తమ గాత్రంతో పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అంతర్జాతీయ పాప్ గాయకుడు ఎడ్ షీరన్ ఇంగ్లీష్ ర్యాప్‌తో పాటలో కనిపించడం మరో విశేషం. కుమార్ సాహిత్యం అందించగా, వీయూష్--షాజియా కొరియోగ్రఫీ చేశారు.షారుఖ్, దీపికా మధ్య కెమిస్ట్రీతో పాటు పాటలోని సంగీతం, యాక్షన్ దృశ్యాలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. తొలి పాటతోనే ‘కింగ్’ సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ‘ఓం శాంతి ఓం’, ‘చెన్నై ఎక్స్‌ప్రెస్’, ‘హ్యాపీ న్యూ ఇయర్’, ‘పఠాన్’, ‘జవాన్’ చిత్రాల తర్వాత షారుఖ్ ఖాన్, దీపికా పదుకొణే కలిసి నటిస్తున్న మరో సినిమా ‘కింగ్’. ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో షారుఖ్ కుమార్తె సుహానా ఖాన్, అభిషేక్ బచ్చన్‌తో పాటు పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్, మార్ఫ్లిక్స్ పిక్చర్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న ‘కింగ్’ ప్రపంచవ్యాప్తంగా 2026 డిసెంబర్ 24న థియేటర్లలో విడుదల కానుంది. షారుఖ్ పుట్టినరోజు సందర్భంగా తొలి పాటను విడుదల చేయడంతో అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది.

సినిమా న్యూస్

గ్లామర్ డోస్ పెంచేసిన హెబ్బా పటేల్..
బ్లాక్ అవుట్‌ఫిట్‌లో బోల్డ్ ఫొటోషూట్!



ప్రేమలో దారుణంగా మోసపోయా, డిప్రెషన్‌లోకి వెళ్లా..

గ్లామరస్ పాత్రలకే పరిమితం కాకుండా, విభిన్నమైన కథలు, పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి రెజీనా కసాండ్రా. కథానాయికగా మాత్రమే కాకుండా ప్రతినాయిక ఛాయలున్న పాత్రల్లోనూ నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ప్రస్తుతం నయనతార ప్రధాన పాత్రలో తెరకెక్కిన ‘మూకుత్తి అమ్మన్ 2’ సినిమాలో కీలకమైన ప్రతికూల ఛాయలున్న పాత్రలో కనిపించనున్నారు. తెలుగులో ఈ చిత్రం ‘మహాశక్తి’ పేరుతో విడుదల కానుంది. ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న రెజీనా తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించారు. గతంలో ప్రేమలో ఎదురైన చేదు అనుభవం తనను ఎంతగా కుంగదీసిందో వివరించారు. తన గత ప్రేమ బంధం గురించి మాట్లాడుతూ.. 2020లో తన జీవితంలో ఊహించని సంఘటన చోటుచేసుకుందని రెజీనా వెల్లడించారు.




రూ.800 కోట్ల క్లబ్‌లోకి ‘జైలర్ 2’.

సూపర్‌స్టార్ రజనీకాంత్ బాక్సాఫీస్ వద్ద మరోసారి తన సత్తా చాటారు. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్ చిత్రం ‘జైలర్ 2’ ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లతో దూసుకెళ్తోంది. విడుదలైన 18 రోజుల్లోనే ఈ సినిమా రూ.800 కోట్ల మార్కును దాటినట్లు ట్రేడ్ లెక్కలు వెల్లడిస్తున్నాయి. దీంతో ఈ మైలురాయిని అందుకున్న తొలి తమిళ చిత్రంగా ‘జైలర్ 2’ నిలిచినట్లు ప్రచారం జరుగుతోంది. 75 ఏళ్ల వయసులోనూ రజనీకాంత్‌కు ఉన్న క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదని ఈ వసూళ్లు మరోసారి నిరూపిస్తున్నాయి. మూడో వారాంతంలోనూ ‘జైలర్ 2’ వసూళ్ల జోరు కొనసాగింది. నవంబర్ 1 ఆదివారం 18వ రోజు దేశవ్యాప్తంగా సుమారు 8,906 ప్రదర్శనల ద్వారా రూ.11.20 కోట్ల నికర వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ నివేదికలు వెల్లడించాయి. అంతకుముందు శనివారం వచ్చిన రూ.9.70 కోట్లతో పోలిస్తే ఆదివారం వసూళ్లు దాదాపు 15.5 శాతం పెరిగాయి.

దీంతో భారతదేశంలో ఈ సినిమా మొత్తం నికర వసూళ్లు రూ.456.30 కోట్లకు చేరగా, దేశీయంగా రూ.533.75 కోట్ల గ్రాస్ నమోదైంది. ప్రపంచవ్యాప్తంగా మొత్తం గ్రాస్ వసూళ్లు రూ.807.25 కోట్లకు చేరినట్లు అంచనా. ఆదివారం ఒక్కరోజే తమిళ వెర్షన్ నుంచి సుమారు రూ.8 కోట్లు వచ్చాయి. హిందీ వెర్షన్ రూ.1.75 కోట్లు, తెలుగు వెర్షన్ దాదాపు రూ.1 కోటి వసూలు చేసినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. తమిళనాడులో మధ్యాహ్నం, సాయంత్రం ప్రదర్శనలకు 42 నుంచి 45 శాతం వరకు ప్రేక్షకుల ఆక్యుపెన్సీ నమోదైంది.

భారతీయ బాక్సాఫీస్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల జాబితాలో ‘జైలర్ 2’ 16వ స్థానానికి చేరినట్లు ట్రేడ్ లెక్కలు చెబుతున్నాయి. ఈ



క్రమంలో ‘2.0’, ‘బాహుబలి: ది బిగినింగ్’, ‘సలార్: పార్ట్ 1’, ‘దంగల్’, ‘అవతార్: ది వే ఆఫ్ వాటర్’ వంటి చిత్రాల దేశీయ వసూళ్లను అధిగమించినట్లు సమాచారం.

2026లో విడుదలైన భారతీయ చిత్రాల్లో ‘ధురంధర్: ది రివెంజ్’ తర్వాత అత్యధిక వసూళ్లు సాధించిన రెండో చిత్రంగా కూడా ‘జైలర్ 2’ నిలిచినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ‘జైలర్ 2’ విడుదలైన సమయంలో ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.1000 కోట్ల వసూళ్లను సాధిస్తుందనే అంచనాలు భారీగా వినిపించాయి. అయితే మూడో వారం నుంచి వసూళ్ల వేగం కొంత తగ్గడంతో ఆ మైలురాయిని అందుకోవడం కష్టంగా కనిపిస్తోంది. అయినప్పటికీ రూ.800 కోట్లకు పైగా వసూళ్లు సాధించడం తమిళ చిత్ర పరిశ్రమకు గర్వకారణంగా నిలుస్తోంది.యోగిబాబు, నమో నారాయణ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. అనిరుధ్ రవిచందర్ అందించిన సంగీతం, నేపథ్య సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.

విశ్వక్ సేన్‌కు ‘కల్ట్’ డబుల్ షాక్..
‘లైలా’ కంటే తక్కువ వసూళ్లు,
ఇకపై సినిమాల ఎంపికే కీలకం!



మాస్ కా దాస్ విశ్వక్ సేన్‌కు కొంతకాలంగా బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాలు దక్కడం లేదు. విభిన్న కథలు, కొత్త తరహా ప్రయోగాలతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నప్పటికీ, వరుస పరాజయాలు ఆయన కెరీర్‌పై ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా ‘లైలా’ వంటి భారీ నిరాశ తర్వాత తన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన ‘కల్ట్’ సినిమాపై విశ్వక్ ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. తెలుగు ప్రేక్షకులకు సరికొత్త స్లాషర్ జానర్‌ను పరిచయం చేస్తున్నానంటూ ప్రచార కార్యక్రమాల్లో ఈ సినిమాపై భారీ అంచనాలు పెంచారు. కానీ విడుదలైన మొదటి రోజే ఈ చిత్రానికి ప్రతికూల స్పందన రావడంతో విశ్వక్‌కు మరోసారి నిరాశ ఎదురైంది.విశ్వక్ సేన్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన ‘కల్ట్’ శుక్రవారం థియేటర్లలో విడుదలైంది. యూత్‌ను ప్రధానంగా లక్ష్యంగా చేసుకుని రూపొందించిన ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని చిత్రబృందం ఆశించింది. అయితే విడుదలైన వెంటనే సినిమాకు ప్రతికూల స్పందన మొదలైంది. అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. మొదటి రోజు వచ్చిన స్పందన తర్వాత వారాంతంలో అయినా వసూళ్లు పుంజుకుంటాయని ఆశించినప్పటికీ, అలాంటి పరిస్థితి కనిపించలేదని ట్రేడ్ వర్గాల అంచనాలు చెబుతున్నాయి.